నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

కొనుగోలులో.. కొర్రీలు..!



మిర్యాలగూడ శివారులో ఉన్న ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల ధాన్యం ట్రాక్టర్లు

పచ్చిగా, డ్రైగా ఉన్నా నిరాకరణ..!

కొన్ని వెరైటీలను కొనుగోలు చేయని మిల్లర్లు

నాణ్యత సాకుతో ధర తగ్గింపు

పట్టించుకోని అధికారులు

నష్టపోతున్న అన్నదాతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అన్నదాతలు కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్దకు వెళ్లే వ్యాపారులు పలురకాల సాకులు చూపించి రైతులను నిలువునా దోచుకుంటున్నారు. శుక్రవారం అక్కడక్క వర్షపు జల్లులు కురవడంతో ఇదే అదనుగా చూసి ధాన్యం ధరలను ఒకేసారి తగ్గించేశారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2320 ఉండగా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రూ.2320తోపాటు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుంది. అంటే రైతుకు రూ.2820 వరకు అందుతుంది. రైస్ మిల్లు వ్యాపారులు మాత్రం ఒకవైపు సన్న బియ్యం రూ.6500పైగా క్వింటాకు విక్రయిస్తూ ధాన్యం ధరలను మాత్రం గణనీయంగా తగ్గించి రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు.

పచ్చగింజ పేరుతో తక్కువ ధరకే కొనుగోలు...

సాగర్ ఆయకట్టుతోపాటు బోరుబావుల కింద సాగు చేసిన రైతులు ముమ్మరంగా వరికోతలు కోస్తున్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల మిల్లుల్లో ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిత్యం వందలాది ట్రాక్టర్లు వస్తున్నాయి. ధాన్యం ట్రాక్టర్లు రాక ఎక్కువగా ఉంటే రైస్ మిల్లు వ్యాపారులు వాట్సాప్ ద్వారానే సంకేతాలు ఇచ్చుకొని ఆరోజు ఏ ధర వరకు కొనుగోలు చేయాలనేది నిర్ధారించుకొని సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారు. హెచ్ఎంటీ రకం ధాన్యాన్ని రూ.2100 నుంచి రూ.2200 వరకే అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. ధర పెంచాలని రైతులు అడిగితే ధాన్యంలో పచ్చగింజ ఉంది. మాకు అవసరం లేదు. మీకు ఇష్టం ఉన్న చోట అమ్ముకోపో అని వ్యాపారులు బెదిరిస్తున్నారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు అడిగిన ధరకే ధాన్యాన్ని వ్యాపారులకు అప్పజెప్పి వెళ్తున్నారు. కాగా మరికొంత మంది రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎన్ని మిల్లుల వద్దకు తీసుకెళ్లినా కొనుగోలు చేసే పరిస్థితి లేదని రైతులు వాపోయారు. ఒక రైతు సబ్ కలెక్టర్ సెల్ నెంబర్ కు పలు మార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో రైతు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

వారం క్రితం రూ.2400 నుంచి రూ.2500...

వారం రోజుల క్రితం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లుల్లో కావేరి చింట్లూ, హెచ్ఎంటీ ధాన్యం రకానికి రూ.2400 నుంచి రూ.2500 వరకు ధర పెట్టి కొనుగోలు చేశారు. ఎప్పుడైతే ధాన్యం మిల్లుల వద్దకు అత్యధికంగా వస్తుందో ఆరోజు వెంటనే ధరలను తగ్గించేస్తున్నారు. వ్యాపారులంతా సిండికేట్‌గా మారడంతో రైతులు అధిక ధర కోసం ఎన్ని మిల్లుల వద్దకు వెళ్లినా కూడా అంతా ఒక్కటే ధర చెప్పడంతో ఏదో ఒక చోట రైతు విసిగిపోయి తక్కువ ధరకు అమ్ముకోని వెళ్తున్నారు.

ధాన్యం కొనుగోలులో మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. ధాన్యం పచ్చిగా, పచ్చ గింజ ఉన్నా ,అధికంగా డ్రై ఉన్నా సరుకు పనికిరాదంటూ కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. ధాన్యం నాణ్యతలో ఏదో ఒక సాకు చూపుతూ మీ సరుకు మాకొద్దని కొందరు చెబుతుండగా మరికొందరు ఆ రకం ధాన్యాన్ని ఖరీదు చేయడం లేదని కొనుగోలు చేయడం లేదు. నాణ్యత గల ధాన్యానికి ధర తగ్గించి అన్నదాతలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. తమ గోడును చెప్పుకునేందుకు రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతుంది. తక్కువ ధరకే ధాన్యం తీసుకుంటున్నారని అధికారులకు ఫిర్యాదు చేసేందుకు రైతులు ప్రయత్నిస్తే అధికారులు మాత్రం స్పందించడం లేదు. దీంతో తప్పని పరిస్థితిలో తక్కువ ధరలకే ధాన్యం అమ్ముకొని ఆర్థికంగా అన్నదాతలు నష్టపోతున్నారు.

వారం రోజుల క్రితం రూ.2600కు పైగా ధర వెచ్చించి కొనుగోలు చేసిన వ్యాపారులు వారం వ్యవధిలోనే రూ.2100 నుంచి రూ.2200 లకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రూ.2300 ధరను కొద్ది మందికి మాత్రమే చెల్లిస్తున్నారు. మొత్తం మీద ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని రూ.2200 వరకే కొనుగోలు చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.



మిర్యాలగూడ శివారులో ఉన్న ఓ రైస్ మిల్లులో ఆంధ్రా నుంచి వచ్చిన ధాన్యం లారీలు

ఆంధ్రా ధాన్యం జోరుగా కొనుగోలు...

ఒకవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి జోరుగా ధాన్యం వస్తున్నా కాని రైస్ మిల్లర్లు ఆంధ్రా ధాన్యాన్ని కూడా జోరుగా కొనుగోలు చేస్తున్నారు. ఏపీ నుంచి నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి సన్నధాన్యం లారీల ద్వారా అధికంగా వస్తున్న ధాన్యం తక్కువ ధరకే ఇస్తుండంతో ఆ ధాన్యాన్ని మాత్రమే ఎక్కువగా మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు రైతుల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. బయటి ధాన్యం రాబట్టే ఇక్కడి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే బయటి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఈ ప్రాంతపు రైతులను వ్యాపారులు ఇబ్బందులు పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు...

ప్రతి సంవత్సరం ధాన్యం కోతలు ప్రారంభ కాగానే మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న గతంలో ఉన్నత స్థాయి అధికారులు రైస్‌మిల్లులతో సమావేశం నిర్వహించి రైతులకు సరైన మద్దతు ధర ఇవ్వాలంటూ రైస్ మిల్లర్లకు దిశానిర్దేశం చేసేవారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా సమావేశం నిర్వహించి రైతులను ఇబ్బందులు పెట్టవద్దని, రైతులకు మద్దతు ధర అందించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసేవారు. వరి కోతలు ప్రారంభమై 15రోజులు దాటినా కూడా ఇంతవరకు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించకపోవడం వల్ల రైస్‌మిల్లు వ్యాపారులు మద్దతు ధర అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మిల్ పాయింట్ల వద్దకు వచ్చి రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రూ.2150కే అమ్ముకున్నాను

రైతు ప్రవీణ్, వేముల పల్లి



మూడు ఎకరాల్లో పండించిన హెచ్ఎంటీ రకం సన్న ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్దకు అమ్మేందుకు తీసుకెళ్లాను. ఎన్ని మిల్లుల వద్దకు తిరిగినా రూ.2150లోపే ధర అడుగుతున్నారు. విధిలేక నాణ్యమైన సన్న ధాన్యాన్ని రూ.2150కే అమ్ముకున్నాను. ఏడాది క్రితం ఇదే ధాన్యాన్ని రూ.2650కు అమ్ముకున్నాను. ఇప్పుడు ఇంత తక్కువ ధరకు అమ్ముకోవడం వల్లవ్యవసాయం కోసం చేసిన పెట్టుబడులు కూడా ఎల్లే పరిస్థితి లేకుండా పోయింది. రైతులు తక్కువ ధరకు అమ్ముకోని నష్టపోతుంటే అధికారులు పట్టించుకోవటం లేదు.అధికారులు అందుబాటులో ఉండి రైతులకు మద్దతు ధర ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

వైద్య పట్టా పొందిన డాక్టర్లు...

ప్రభుత్వ సర్వీస్‌లో చేరి ప్రజలకు సేవ చేయాలి

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఎంబీబీఎస్ పూర్తిచేసుకుని వైద్య పట్టా పొందిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీస్ లో చేరి ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాత్రి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థుల కాన్వకేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎంబీబీఎస్ డిగ్రీ కాదని, మనుషుల ప్రాణాలను నేరుగా నిలబెట్టగలిగే ఆయుధమన్నారు. అలాంటి వైద్య వృత్తిని పూర్తిచేసిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులో చేరి పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఎంతోమంది వైద్యులు పేద ప్రజలకు గొప్ప వైద్య సేవలను అందించి పేరు, ప్రఖ్యాతులు సాధించడమే కాక, పద్మభూషణ్, పద్మవిభూషన్ వంటివి పొందారని, అందులో తెలంగాణ నుండి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషన్ పొందారని తెలిపారు. రోగులకు గౌరవంగా చికిత్స చేయాలని, ప్రతి డాక్టర్ దేవుడితో సమానమని,డబ్బే ధ్యేయంగా కాకుండా, ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేయాలని పునరుద్ఘాటించారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 40 వేల చదరపు అడుగులో క్రిటికల్ కేర్ యూనిట్ ను నిర్మించడం జరిగిందని, ఈనెల 5న దానిని ప్రారంభించనున్నామని, అలాగే కనగల్ పీహెచ్‌సీలో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించామని, ప్రభుత్వ వైద్య కళాశాలను 28 ఎకరాలలో నిర్మించినట్టు తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎంబీబీఎస్ మనసుల జీవితాలను కాపాడే అద్భుతమైన కోర్స్ అని అన్నారు. డాక్టర్లు దేవుడితో సమానమని, వైద్య వృత్తి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు అని అన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్లు వైద్య విద్యను పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థులకు వైద్య పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఏ .నరేంద్ర కుమార్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి మాట్లాడారు. ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ స్కూల్‌లో తహసీల్దార్ తనిఖీ

నవతెలంగాణ-పెద్దవూర



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, జెడ్పిహెచ్ఎస్‌లను శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాశాఖాదికారి తరి రాముతో కలిసి అకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చేస్తున్న బోధనా తీరును క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో పాటు కూర్చొని పరిశీలించారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం, పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ బాత్రూంలను, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కూరగాయలు, పప్పులు, బియ్యం శుభ్రంగా ఉంచాలని , పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభల కుండా పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పాలనలో ..

రైతులు అరిగోస పడుతున్నారు

ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణయుగంలా ఉండేది

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -క్లాక్ టవర్



రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం నెలకొన్నదని, కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోపడుతున్నారని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. 2017 నాటికి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించింది ఈ నల్గొండ జిల్లావ్యవసాయం పండుగలా మార్చామని తెలిపారు.అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారులతో సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు అన్ని సమకూర్చేదన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవని, ఒరిగింది శూన్యమని ఇప్పుడు రైతులు అరిగోస పడుతున్నారు తెలిపారు. ఇప్పటివరకు 30శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. భరోసా లేదు.. ధాన్యం కొనుగోళ్లు లేవు....బోనస్ లేదు అని విమర్శించారు. మంత్రులు కమీషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయారన్నారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదన్నారు. మా హయంలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ మద్దతు ధర అందించామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. బోనస్ ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు. నల్గొండ లో ఓ మంత్రి కి సోయి లేదు.ఎప్పుడు మైకం లో వుంటుండు రైతులంటే లెక్క లేదు కమిషన్లు దందా లో నిమగ్నమయ్యాడని విమర్శించారు. ఎవ్వరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారన్నారు. గాల్లో హెలికాప్టర్ లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నారు.. ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తలు ల్లాగా మాట్లాడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలి అంతే కానీ కాంగ్రెస్ కార్యకర్తలగా మాట్లాడొద్దు అని సూచించారు. పోలీసులు కూడా అతి చేయొద్దు..చట్టం ప్రకారం నడుచుకోవాలి..బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం అని హెచ్చరించారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి , నాయకులు కొండూరు సత్యనారాయణ, దేవేందర్, కడారి కృష్ణయ్య ,విద్యార్థి నాయకులు ప్రణీత్ ,తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన బ్రిడ్జి నిర్మాణ పనులు

రెండేండ్లు దాటినా పూర్తికాని పనులు

వన్ వే ట్రాఫిక్ తో ప్రయాణికుల ఇబ్బందులు



నవతెలంగాణ-పెద్దవూర

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం కారణంగా పెద్దవూర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి రెండేండ్లు దాటినా నత్తనడకన సాగుతున్నాయి. దీంతో వాహనదారులు, వ్యాపారులు,స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వన్ సైడ్ బ్రిడ్జి నిర్మించుటకు ఏడాదిన్నర కాలం పట్టింది. ఆ తరువాత నిధులు రాక మరో ఏడాది పనులు నిలిచి పోయాయి.. రెండేళ్లుగా పనులు నడుస్తున్నాయి. ఇప్పటికి పూర్తి కాకపొవడంతో బ్రిడ్జిపై వన్‌వేలో వాహనాలు వెళుతున్నాయి. ఈ క్రమంలో బ్రిడ్జికి అను సంధానమైన రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. కనీసం ఆగుంతలను పూడ్చి వేయడం గానీ, దుమ్ము దూళి లేవకుండా నీటిని కొట్టడం గానీ చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి గుండానే నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రానికి నిత్యం వచ్చి పోయే వాహనాలు రద్దీ ఉంటుంది. క కోదాడ జడ్చర్ల హైవే రోడ్డు అయినప్పటికి కనీసం కాంట్రాక్టర్ అధికారులు బ్రిడ్జి సమీపంలో ఏ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయక తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన ఘటనలు ఉన్నాయి. గుంతల రోడ్డులో వచ్చే వాహనాలను తప్పించే ప్రయత్నంలో కిందపడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలను అప్పుడప్పుడు పూడ్చుతున్నప్పటికీ ఒకరోజులోనే గుంతలుపడుతున్నాయి. పెద్దలోడ్లతో లారీలు, ఆర్టీసీ బస్సులు, కంటైనర్లు నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిగుండా వెళుతున్నాయి. వాహనాల తాకిడికి లేచే దుమ్ముదూళితో వ్యాపార సముదాయాలు నిండిపోతున్నాయని ప్రజల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వర్షం పడితే బ్రిడ్జిపై మోకాళ్ల లోతు నీళు నిలుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేసి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, బ్రిడ్జిపై నీరు నిలవకుండా చూడాలని, రోడ్డుకు మరమ్మతులు చేసి వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. అబ్రిడ్జి నిర్మాణపనులు నడుస్తున్నా అధికారులు పనుల తీరును పరిశీలించడం లేదనే చర్చ సాగుతుంది. ఎవరికి ఇచ్చే మామూల్లు వారికీ ముందే ఇచ్చినట్లు సమాచారం. దాంతో పనులు పరిశీలనకు ఎవ్వరు కూడా రావడం లేదని విమర్శలుకూడా వినబడుతున్నాయి. కాంట్రాక్టర్ ఎప్పుడు అందుబాటులో ఉండి దగ్గర ఉండి పనులు చేయాంచాలిసి ఉండగా అతనుకూడా ఎప్పుడో చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నట్లుగా మండలం లో చర్చ జరుగుతుంది. పెద్దవూర మండల కేంద్రంలోని చిన్నవాగు బ్రిడి నుంచి దాదాపు అర కిలోమీటర్ దూరం రోడ్డు విస్తరణ పనులు నిలిపి వేశారు. అక్కడ ఫ్లయ్ ఓవర్ ఏర్పాటు చేసేందుకు రోడ్డు విస్తరణ పనులు నిలిపి వేసి మధ్యన డివైడర్ల ఏర్పాటు కోసం వదిలారు.అయితే ప్రదేశం లో తరచూ ప్రమాదాలు జరిగి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా సంభందిత కాంట్రాక్టర్ ఇప్పటికైనా పనులు ఆలస్యం కాకుండా చూడాలని మండలకేంద్రం ప్రజలు కోరుతున్నారు.

సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే నిలిచిపోతుంది

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ -చండూరు



సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే నిలిచిపోయే గొప్ప విషయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చండూరులో ఆయన శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 16 నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేసింది అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు, సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు బంగారు గడ్డలో నూతనంగా మంజూరైన ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, కోడిగిరి బాబు నల్లగంటి మల్లేష్, మంచు కొండ సంజయ్, యాదయ్య, బీనపల్లి శేఖర్, డీలర్లు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే



నాంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనడానికి రుజువే నిరు పేదలకు సన్న బియ్యం పంపిణీ అన్నారు. బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, నకిలీ మద్యం తయారీ విషయంలో ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాల్ మార్కెట్ చైర్మెన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నాంపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, కోరే యాదయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ, తహసీల్దార్ గుగులోతు దేవ సింగ్, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రాజు, సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కిడ్నాప్ అయిన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నాగర్జున సాగర్



రెండు రోజుల క్రితం నాగార్జునసాగర్ లో కిడ్నాపైన ఆంధ్ర ప్రాంతానికి చెందిన హరిచంద్ర మృతదేహం ఆచూకీ లభించినట్లుగా విజయపురి నార్త్ ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు. ఎస్సై సంపత్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం.. గత సంవత్సరం డిసెంబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల మండలం పసివేముల గ్రామానికి చెందిన పండ్ల హరిచంద్ర(65) అల్లుడు బ్రహ్మంతో గొడవపడ్డాడు. ఈ విషయంలో బ్రహ్మం అన్న బెజవాడ రమేష్,అక్కలు, పద్మ మంగమ్మ లు హరిచంద్రతో ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో హరిచంద్ర ఈ నలుగురిని నరకడంతో రమేష్ ఇప్పటికీ కోమాలో ఉన్నాడు. ఈ సంఘటన అనంతరం హరిచంద్ర తన గ్రామాన్ని వదిలిపెట్టి నల్లగొండ జిల్లా కనగల్లు ప్రాంతంలో ఉంటున్నాడు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి నాగార్జునసాగర్ హిల్ కాలనీకి రాగా సమాచారం తెలుసుకున్న ప్రత్యర్థులు చంద్రన్న కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. ఈ విషయంలో హరిచంద్ర భార్య నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. వీరిలో కోటమ్మ అనే మహిళతో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా కిడ్నాప్ అయిన హరిచంద్రను హత్య చేసిన ప్రాంతాన్ని తెలిపారు. ఆంధ్ర ప్రాంతంలో హరిచంద్ర మృతదేహాన్ని గుర్తించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాగర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు ప్రకారం నిందితులు భార్గవ్, వెంకన్న, కోటేష్, భాస్కర్లు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు. ఇంకా విచారణ కొనసాగుతుందని నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

మహనీయుల జయంతి సభలను ప్రభుత్వమే జరుపాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిపాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఏప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతి సభలను ప్రతి గ్రామ పంచాయితీ లోనూ ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నేడు బాబు జగజీవన్ రావు జయంతి, ఈ నెల11న మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి, ఈ నెల14న డాక్టర్ అంబేద్కర్ జయంతి సభలల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వివక్ష అంటరానితనం దేవాలయం ప్రవేశ నిరకరణ దళితులకు ఇండ్లు కిరాయికి ఇవ్వకపోవడం కుల దూరంహాకారం హత్యలు కులాంతర వివహితులపైన దాడులు వంటి సంఘటనలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల చివరి వారంలో పూలే,అంబేద్కర్ జన జాతర నిర్వహించునున్నట్లు తెలిపారు.

బైకు దొంగల అరెస్టు



- 24 మోటార్ సైకిల్స్, 3 సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ -నకిరేకల్

బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి,రూ.18.20 లక్షల విలువ గల 24 మోటార్ సైకిల్స్, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శుక్రవారం నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన పాలడుగు అశోక్, నార్కట్ పల్లి మండలం అక్కినేపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల పరుశరాములు, తిరుమలగిరి గ్రామానికి చెందిన బోడ సాయిరాం బైకు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో నకిరేకల్ పట్టణ పరిధిలో మోటార్ సైకిల్స్ వరుస దొంగతనాల వల్ల డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఈనెల 3 న నకిరేకల్ మెయిన్ సెంటర్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ పై పాలడుగు అశోక్, నెంబర్ లేని స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ పై ఏర్పుల పరుశరాములు, బోడ సాయిరాం తిప్పర్తి రోడ్డు వైపు నుండి వస్తుండగా ఆ వాహనాలను ఆపి తనిఖీ చేశారు. మోటర్ సైకిల్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు, లైసెన్సులు చూపించమని అడగగా తట పటాయించారు. దీంతో అనుమానం వచ్చి ఆరా తీయగా ముగ్గురం కలిసి మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్నట్టుగా తేలింది. ఈ విచారణలో నకిరేకల్ లో 9 కేసులు, సూర్యాపేట, చౌటుప్పల్ లో ఒక్కొక్క కేసు , హయత్ నగర్ 3 కేసులు , వనస్థలిపురం ఒక కేసు, ఎల్‌బీనగర్ 5 కేసులు, చైతన్యపురి ఒక కేసు, మిగతా రెండు మోటార్ సైకిల్‌ల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మోటార్ సైకిల్ లను హోటల్ ల ముందు, బార్ షాప్ ల ముందు, ఇండ్ల ముందు పార్క్ చేసిన వాటిని పాత తాళం చెవిలతో లాక్ ఓపెన్ చేసి దొంగిలించుకొని పోయి వాటిలో కొన్నింటిని పరశురాములు, సాయిరాం కలిసి 11 బైక్‌లను వారికి తెలిసిన వారికి అమ్ముకున్నామని. మిగతా 13 బైక్ లను నిర్మాణంలో వున్న పాలడుగు అశోక్ ఇంటి వెనుకాల దాచి పెట్టగా వాటితో పాటు వారి వద్ద నుండి మొత్తం 24 మోటార్ సైకిల్ లను నేరస్తుల నుండి స్వాధీన పరుచుకున్నట్టు తెలిపారు.ఈ దొంగతనాల కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టుబడి చేసిన యస్.ఐ లచ్చి రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, శ్రీను, సురేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు ఎస్పీ అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

'హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు'

నవతెలంగాణ-నూతనకల్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించొద్దు అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూమిలో చెట్లను తొలగించి భూమిని చదును చేసి జంతువులకు జీవరాశులకు తీవ్ర ఇబ్బంది కలిగించే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్ననీ అన్నారు. దీనిని వ్యతిరేకించిన విద్యార్థులపై లాటి చార్జీ చేసి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం ప్రజాస్వామ్యమని అన్నారు. చెట్ల తొలగింపును, కోర్టు వేలం నిలిపివేయాలని స్టే విధించడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందని అన్నారు.ఈ స్టే ను దృష్టిలో పెట్టుకుని భూముల వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంటోత్సవ్

- సిటీ విద్యాసంస్థల చైర్మెన్ ఆర్.ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక ఎంజీ రోడ్డులో తెలంగాణ విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్‌లో టాలెంటోత్సవ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్..



- ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులకు తిప్పలు.. చుక్కలు చూపిస్తున్న అధికారులు
- సర్వర్ డౌన్.. ప్రజల సహనం కూడా డౌన్
- మూడు శాఖల మధ్య నలిగిపోతున్న ప్రజలు
- వచ్చిన దరఖాస్తులు 65,209.. పరిష్కరించినవి18,831 మాత్రమే
- క్రమబద్ధీకరణపై అధికారులకు కొరవడిన స్పష్టత



అయోమయం.. గందరగోళం

నవతెలంగాణ-సూర్యాపేట

అధికారుల హడావుడి, అనాలోచిత చర్యల కారణంగా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ అంతా అయోమయం, గందరగోళంగా మారింది. ఖజానా నింపుకోవాలనే క్రమంలో అధికారుల తొందరపాటుతో దరఖాస్తుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మూడు దశల్లో జరగాల్సిన ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు దరఖాస్తుల తీరు మారుతున్నదన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. ఒకే సర్వే నంబర్‌లో ఒకరికి ఎల్‌ఆర్‌ఎస్ అప్రూవ్డ్ రాగా, మరో దరఖాస్తుదారుడికి అదే సర్వే నంబర్‌లోని స్థలం ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నదని ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నది. దీంతో కొందరు తమ విలువైన స్థ లాలను ప్రొహిబిటెడ్ జాబితా నుంచి తొలగించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.



సరైన సర్వే చేయకుండానే చాలా మంది స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపణలు వస్తున్నాయి. ఆదరబాదరగా నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియకు ప్రజల నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. మరో నెల రోజులు గడువు పెంచినా దరఖాస్తుల్లో పురోగతి కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాట్లను క్రమబద్ధీకరించి సొమ్ము చేసుకోవాలనే లక్ష్యంతో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను తెరమీదికి తెచ్చిందని సామాన్యులు చర్చించుకుంటున్నారు. ఎన్నికలకు ముందు పూర్తి ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని చెప్పి ఇప్పుడు లక్షల రూపాయలు దండుకోవడంపై అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు. డబ్బులు చెల్లించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే అధికారులు అప్‌డేట్ చేస్తున్నారు. డబ్బులు చెల్లించిన సంబంధిత దరఖాస్తుల పురోగతి(స్టేటస్) గందరగోళంగా మారింది. వాస్తవానికి ఎల్‌ఆర్‌ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను మూడు దశల్లో వడపోసిన తర్వాత సదరు దరఖాస్తుదారుడికి ఫీజు చెల్లించాలన్న సమాచారం చేరవేయాలి. సమీపంలో లేని ప్రభుత్వ భూములు, చెరువు స్థలాలకు సంబంధించిన సర్వే నంబర్లను పట్టా భూముల్లో చేర్చడంతో అవి కాస్త ప్రొహిబిడెడ్ జాబితాలో చేరిపోయాయి. వీటిపై ముందుగా పరిశీలించకుండానే ఫీజులు చెల్లించాలని దరఖాస్తుదారులపై ఒత్తిడి చేస్తుండడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవేళ ఫీజు కట్టిన తర్వాత రెండు, మూడో దశ పరిశీలనలో స్థలంపై ఏదైనా వివాదం ఉంటే అప్పటికే ప్రభుత్వానికి చెల్లించిన ఫీజు తిరిగి వాపసు వస్తుందో లేదోనన్న అయోమయంలో దరఖాస్తుదారులు ఉన్నారు.

డబ్బులు చెల్లించినా ఎల్-1 దశలోనే..

జిల్లాలోని మెజార్టీ ప్రాంతాల్లో పలువురు ఖాళీ స్థలాలను కొన్ని ఏండ్ల కింద కొనుగోలు చేశారు. అయితే ఆ వెంచర్ జీపీ లేఅవుట్లలో ఉందని చెప్పడంతో గత ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ కట్టుకునే వెసులుబాటు కల్పించింది. దీంతో 19-10-2020లో ఫీజు చెల్లించి నమోదు చేసుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు పూర్తి ఫీజు చెల్లించి తమ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించి, గత నెల 30 వరకు గడువు విధించింది. దీంతో పలువురు లక్షలను ప్రభుత్వానికి చెల్లించారు. అయితే ఇందుకు సంబంధించి స్థలం రెగ్యులరైజ్ అయినట్లు ప్రొసీడింగ్ కాపీ ఇంతవరకు పలువురికి అందలేదు. దీనిపై ఆ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించగా.. మీ అప్లికేషన్ ఇంకా ఎల్-1 దశలోనే ఉన్నదని, ఎల్-1, ఎల్-2, ఎల్-3 స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాతనే క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయినట్లని చెబుతున్నారు. మరి ఆయా దశల్లో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే కట్టిన ఫీజు వాపసు చేస్తారా ? అని సదరు ఎవరైనా అడిగితే.. ఆ విషయం తమకు తెలియదని అధికారులు సమాధానం చెబుతున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్ చేసి డబ్బులు కట్టించడం వరకే మా పని అని, మిగతా వివరాలపై తమకు స్పష్టత లేదని చెబుతున్నారు. లక్షలకు పైగా ప్రభుత్వానికి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించి ప్రొసీడింగ్ కాపీ కోసం ఎదురు చూడాల్సి వస్తున్నదని పలువురు బాధితులు వాపోతున్నారు.

గందరగోళంగా ప్రక్రియ..

జిల్లా వ్యాప్తంగా ఎల్‌ఆర్‌ఎస్ కోసం 65,209 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో పరిష్కరించినవి 18,831 మాత్రమే, ఇంకా మిగిలిన 46378 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఇందులో కూడా సరైన పత్రాలు లేని కారణంగా కొన్ని దరఖాస్తులను తిరస్కరించారు. అలాగే కొన్ని స్థలాలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల పరిధిలో ఉన్నాయంటూ మరో కొన్నింటిని దరఖాస్తులను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టారు. ఫీజు చెల్లించినప్పటికీ ఇంకా వివిధ దశల్లో సదరు స్థలాలపై విచారణ జరుపాల్సి ఉంటుందని, ఆ తర్వాతే సంబంధిత స్థలం పూర్తిగా రెగ్యులరైజ్ అయినట్లు అని అధికారులు చెబుతున్నారు.

మూడు శాఖల మధ్య నలిగిపోతున్న ప్రజలు..

ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఎల్‌ఆర్‌ఎస్ అమలులో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ మూడు శాఖల అధికారులు వివిధ కారణాలతో దరఖాస్తుదారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఒక శాఖకు వెళ్లి క్లారిటీ కోరితే, మరో శాఖకు వెళ్లాలని సూచించడం, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించినప్పటికీ మరిన్ని డాక్యుమెంట్లు కావాలని నిర్దేశించడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని కేసుల్లో, ఒక శాఖ నిర్దేశించిన నిబంధనలను మరో శాఖ పట్టించుకోకపోవడం, దరఖాస్తుదారులకు క్లారిటీ లేకపోవడం వల్ల అనుమతుల ప్రక్రియ నెమ్మదిస్తోంది. ముఖ్యంగా మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు వ్యవస్థ రూపొందించినప్పటికీ, యాప్‌లో తరచూ టెక్నికల్ సమస్యలు వస్తున్నాయి. అప్లికేషన్ లోడ్ అవ్వకపోవడం, డేటా అప్‌లోడ్ కాని సమస్యలు దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికార యంత్రాంగం తక్షణం స్పందించి, యాప్ పనితీరును మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి. అలాగే, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేయడం ద్వారా, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించవచ్చు. డిజిటల్ వ్యవస్థను ప్రభావవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

బకాయిలు పూర్తి చేసిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపు

- ధాన్యం కేటాయించాలంటే బ్యాంకు గ్యారంటీ ఉండాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సీఎంఆర్ బకాయి పూర్తి చేసిన మిల్లర్లకే 2024-25 రబీ సీజన్ ధాన్యం కేటాయించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు, మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్, 2024-25 ఖరీఫ్ సీజన్ సిఎమ్ఆర్ బకాయిలను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.బ్యాంకు గ్యారంటీ ఉన్న మిల్లర్లకి మాత్రమే 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయించటం జరుగుతుందని, వేలం వేసిన ధాన్యం బకాయిలు కూడా త్వరగా చెల్లించాలని తెలిపారు. మిల్లులకి వచ్చిన ధాన్యం ఎలాంటి పెండింగ్ లు పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, ఎ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి, డి టి లు, మిల్లర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలు స్వయం ఉపాధి పొందుటకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు.శుక్రవారం స్థానిక జిల్లా 45వ వార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త సేవా ఆధ్వర్యంలో ఈ నెల 5న స్థానిక ఎంజి రోడ్డులో గల మనీ డెంటల్ హాస్పిటల్ ప్రక్కన గల శ్రీ భగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ లో మహిళలకు ఉచితంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, ఆరీ వర్క్(మగ్గం) లలో ఉదయం 9 గంటలకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. పట్టణ, జిల్లా ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. వివరాలకు కళ్యాన్ సెల్: 9618062848, కుక్కడపు బిక్షం సెల్: 9032341944 ను సంప్రదించాలని తెలిపారు.

అంబానీ, ఆదానీలకు దోచి పెట్టడమే ఆపరేషన్ కాగర్ లక్ష్యం

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అటవీ, ఖనిజ సంపదలను అంబానీ, ఆదాని, బహుళ జాతి కంపెనీలకు దోచిపెట్టడమే ఆపరేషన్ కగార్ లక్ష్యమని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపి మాట్లాడారు. 2026 మార్చి వరకు భారతదేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా నిర్మిస్తామని హోం మంత్రి అమిత్ షా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సల్స్ సాకుతో అడవి బిడ్డలపై సామూహిక దమనకాండలు, అత్యాచారాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి బిడ్డలపై కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, పార్టీ సూర్యపేట డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషిమాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ,నాయకులు వల్దాస్ జానయ్య, శ్వేత, చిట్టి, శ్రీరామ్, యేసు, అనసూర్య, గుండగాని రేణుక పాల్గొన్నారు.

'యువత ఫొటోగ్రఫీ రంగంలో అభివృద్ధి చెందాలి'



నవతెలంగాణ-సూర్యాపేట

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఫోటోగ్రఫీ రంగంలో అభివృద్ధి చెందాలని ఫొటో, వీడియో గ్రాఫర్స్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక దురాజ్పల్లి సమీపంలో సరిత ప్యాలెస్‌లో లిటిల్ మూమెంట్ బేబీ స్టూడియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతన టెక్నాలజీకి అనుకూలంగాజిల్లా కేంద్రంలో బేబీ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మహానగరం లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఫోటోగ్రాఫర్లకు కావలసిన విధంగా స్టూడియోను ఏర్పాటు చేసినందుకు లిటిల్ మూమెంట్ స్టూడియో నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు కొక్కుల శేఖర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి మహేష్, గుణగంటి సురేష్ గౌడ్ ,నజీర్ మిక్సింగ్ ,ప్రభాకర్ రెడ్డి, సిద్ది శ్రీకాంత్, సాయి రెడ్డి ,రవి, రెడిల్ ల్యాబ్ శ్రీను, వెలుగు శీను ,పద్మ , జానీ, శరత్ ,బొమ్మల నాగరాజు, సతీష్ ,అంజలి స్టూడియో శేఖర్, వీరస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌లపై యువత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ప్రజలను ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో నిర్వహించిన సైబర్ నేరాలు గంజాయి డ్రగ్స్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ మద్యపానం దుమపానం మదకద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరం అంటూ యువతకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు బెట్టింగ్ యాపులకు గురై జీవితాలను ఆగం చేసుకోవద్దని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువతకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కళాకారులు ఈ అవగాహన సదస్సుపై పాటలను పాటి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

తండావాసులకు మంచినీటి సౌకర్యం కల్పించడం హర్షణీయం



నవతెలంగాణ-సూర్యాపేట

సువెన్ కంపెనీ వారు వేసవిలో తండావాసులకు నీటి సమస్యలు రాకుండా నూతన పైపులైన్ ఏర్పాటు చేయించడం అభినందనీయమని మున్సిపల్ డీఈ సత్య రావు అన్నారు.సువెన్ ఫార్మా వారి సహకారంతో శుక్రవారం స్థానిక 5 వ వార్డు, వస్రాంతండలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ మంచినీరు, విద్యా ఆరోగ్యం, అభివృద్ధి విషయాల్లో తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన అధికారి ప్రసాద్,హెచ్ ఆర్ వెంకటరమణ, సైదులు, జీవన్, బానోతు కృష్ణ, పెద్దలు ధరావత్ సైదా నాయక్, చక్రునాయక్, శివరాం, సేవ్యానాయక్, తారాసింగ్, రమేష్, అశోక్, నగేష్, తరుణ్ పాల్గొన్నారు.

'ప్రయివేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు'

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రయివేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అని పిల్లలమరి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల యందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల గురించి వివరంగా తెలియజేశారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రైవేటు స్కూళ్లకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి పుష్పావతి,కే సైదయ్య,బి నారాయణ,పీ సైదులు పాల్గొన్నారు.



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.నరసింహ

నవతెలంగాణ-తుంగతుర్తి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.నరసింహ హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ కె.పార్థసారధితో కలిసి సందర్శించి, పలు రికార్డులతో పాటు, నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు ప్రజలు పోలీసులతో మమేకమై ఉండేందుకే పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం మండలంలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహిస్తూ పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని,వీటి వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు.యువత ఎక్కువ మంది మత్తు పానీయాలకు,మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు వదులుకుంటున్నారని,కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని,అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు.పోలీసులు ప్రజల భద్రత,రక్షణ కోసం పని చేస్తారని,పోలీసుల సేవలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.స్టేషన్లో నమోదైన పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, ఫిర్యాదుదారుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై క్రాంతి కుమార్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ఏర్పాటు హర్షణీయం

మద్ది బేకర్స్ 'క్యూ' ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట అభివృద్ధి దిశగా మరిన్ని పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ఏర్పడటం హర్షణీయమని, ఇలాంటి వ్యాపార అవకాశాలు స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాయని స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'మద్ది బేకరి క్యూ' ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ బేకరీ స్థానికులకు రుచికరమైన ,ఉత్తమమైన నాణ్యత కలిగిన ఆహార పదార్థాలను అందించాలనే లక్ష్యంతో పని చేయాలని ఆకాంక్షించారు. మద్ది శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కస్టమర్లకు ఉత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి శ్రీనివాస్, నంద్యాల దయాకర్ రెడ్డి,గండూరి కృపాకర్, బండారు రాజా,తాహెర్, దేశగాని శ్రీనివాస్ గౌడ్,రఫీ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలకు కృషి



- తెలంగాణ గడ్డపై ఎర్ర జెండాకు పూర్వ వైభవాన్ని సాధిస్తాం
- సీపీఐ(ఎం) అఖిలభారత 24వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీపై పోరులో లౌకిక పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మెతక వైఖరి అవలంబిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రమాదాన్ని నివారించేందుకు ఐక్య ఉద్యమాలకు కృషి చేస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో జరుగుతున్న సీపీఐ(ఎం) 24వ అఖిలభారత మహాసభలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా ఆమె పాల్గొని తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో పార్టీ చేస్తున్న కృషిని వివరిస్తూ మాట్లాడారు. విభజన హామీలు అమలు విషయంలో తెలంగాణకు రావలసిన నిధుల విషయంలో అందరినీ కలుపుకపోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు రావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వామపక్షాలను కూడగట్టేందుకు సీపీఐ(ఎం)) నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ ప్రజా అనుకూల ఏజెండాలో లెఫ్ట్ పార్టీలో ఒక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోయేందుకు చొరవ చూపుతున్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగున్నర లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు సాధించింది వామపక్ష పార్టీలు అన్నారు. హెచ్ సి యు భూములు రాష్ట్ర ప్రభుత్వం అమ్మడాన్ని కి వ్యతిరేకంగా, రామోజీ ఫిలిం సిటీ ఆక్రమించుకున్న భూములకు సాధనకు సీపీఐ(ఎం)) నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజా, వర్గ పోరాటాలను తెలంగాణ రాష్ట్రంలో ఉధృతంగా నిర్వహిస్తూ స్వాతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య కార్యాచరణ ఉద్యమాలను లెఫ్ట్ పార్టీలుగా, మరికొన్ని విషయాలలో లౌకిక పార్టీలుగా ముందుకు వెళ్తామన్నారు. హిందుత్వ- కార్పొరేట్ దోపిడి శక్తుల దోపిడి విధానాలను ప్రజలకు వివరిస్తూ సమీకరిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సీపీఐ(ఎం) పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

మారేపల్లి కుమార్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపల్లి కుమార్ 39వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కాసర బాధ రోడ్డులోని అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి,గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బంటు సందీప్, వాసు, మహేందర్, మహేష్, వరుణ్, అఖిల్, గోపి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగం అవాస్తవం

- సింగిల్ విండో చైర్మెన్ తొగరు సీతారాములు




నవతెలంగాణ-మునగాల

తాడువాయి సింగిల్ విండోలో తాను నిధులు దుర్వినియోగం చేసాననే అభియోగాల్లో ఏలాంటి నిజం లేదని తాడువాయి సింగిల్ విండో చైర్మెన్ తొగరు రమేష్ తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంఘం ద్వారా ఎరువులను విక్రయించగా రూ.8లక్షల 30 వేలు వచ్చాయని ఆయన తెలిపారు. ఆ డబ్బును బ్యాంకులో జమ చేయకుండా సీఈఓ. కంప్యూటర్ ఆపరేటర్ కాజేశారని తెలిపారు. ఈ అక్రమాలపై విచారణ జరపాలని బ్యాంకు మేనేజర్‌ను తానే స్వయంగా కోరినట్లు తెలిపారు. ఈ మేరకు నిధుల దుర్వినియోగంపై గత ఏడాది నవంబరు 2న బ్యాంకు అధికారులు విచారణ చేపట్టారని చెప్పారు. కంప్యూటర్ ఆపరేటర్ షేక్ పర్వీన నుండి వాంగ్మూలం తీసుకున్నారని తెలిపారు. ఎరువులు అమ్మగా వచ్చిన సొ మ్మును ఏమి చేశావని ఆమెను ప్రశ్నించారు. దీంతో ఆమె తాడువాయి గ్రామానికి చెందిన బుచ్చి పాపయ్య అనే రైతు చైర్మెన్ పేరు చెప్పి 45వేల ఎరువులు తీసుకెళ్లారని. ఇంకా సంఘంలోని కొంత డైరెక్టర్లకు చైర్మెన్ పేరు చెప్పి 80వేల రూపాయల ఎరువులు తీసుకు వెళ్లారని బ్యాంకు అధి కారులకు తప్పుడు సమాచారం ఇచ్చిందన్నారు. వారు తీసుకున్న ఎరువులతో తనకు ఏలాంటి సంబందం లేదని ఆ అప్పులు రైతులే బ్యాంకులో చెల్లించారని చెప్పారు. ఇంకా హైదరాబాద్‌లో జరిగే సొసైటి అద్యక్షుల శిక్షణా కార్యక్రమానికి వెళ్లే సమయంలో చైర్మెన్‌కు 20వేలు ఇచ్చానని చెప్పటంలో నిజం లేదన్నారు. సొసైటి నుంచే ఖర్చు రాసి డబ్బు తీసుకున్నానని తెలిపారు. ఇంకా సంఘ డైరెక్టర్ల టూర్ ఖర్చులు కూడా ఖర్చులు రాశామని చెప్పారు. ఆ ఖర్చులన్నింటికీ ఎరువులు అమ్మగా వచ్చిన డబ్బుల నుంచే ఇచ్చామని కంప్యూటర్ ఆపరేటర్ లేని పోని మాటలు చెప్పటం హాస్యాస్పదంగా వుందన్నారు. సంఘంలో డబ్బును దుర్వినియోగం చేశారనే ఆరోపణలు తనను చాలా బాధ కలిగించాయని చైర్మెన్ బావోద్వే దానికి లోనైయ్యారు. తాను పద వీ బాద్యతలు చేపట్టిన సమయంలో సొసైటి రూ.18లక్షలు లోటులో వుందన్నారు. అలాంటిది 2కోట్ల లాభాల్లోకి తెచ్చానని గుర్తు చేశారు. సంఘ రైతుల నుంచి సిఇఓ, స్టాఫ్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆప రేటర్లు కాజేసిన సొమ్ము ను రికవ రీ చేసేందుకు ఎంతో కృషి చేశాన ని చెప్పారు. సంఘ అభివృద్ధి కో సం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తీసుకున్న అన్ని రకాల రుణాల ను సకాలంలో చెల్లించి సంఘ అ భివృద్ధి కి పాటుపడాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వల్ల వెంకటేశ్, బొల్లేపల్లికుమార్




నవతెలంగాణ-భువనగిరి

బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వల్లందాస్ వెంకటేశ్, డాక్టర్ బోల్లేపల్లి కుమార్‌లు ఎన్నికయ్యారు.శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి.ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది జిట్టా భాస్కర్‌రెడ్డి ఎన్నికల ఫలితాలను సాయంత్రం ప్రకటించారు.అధ్యక్షులుగా వల్లందాస్ వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా డాక్టర్ బొల్లెపల్లికుమార్, ఉపాధ్యక్షురాలుగా ఎర్ర రేణుక, సంయుక్త కార్యదర్శిగా చేకూరి ఐలయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా సామల రాజేందర్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా ముదసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కందుల రాజేష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులుగా సిహెచ్.సిద్ధిరాములు, జంగిటి శివకిరణ్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను జెడ్పీ సీఈఓ శోభారాణి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రతిఒక్కరు సకాలంలో వినియోగించుకోవాలని తెలిపారు.మసీదుగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.అనంతరం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సన్న బియ్యం పథకాన్ని పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్‌కుమార్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ కార్యాలయ ఆపరేటర్ ఆజాం పాల్గొన్నారు.



ఘనంగా పోలీస్ అమరవీరులకు నివాళులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండల పోలీస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 2015 ఏప్రిల్ 4 న అడ్డగూడూర్ మండలం జానకిపురంలో సిమీ ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన ఎస్ఐ సిద్దయ్య ,కానిస్టేబుల్ నాగరాజు మృతిచెందారు.కాగా శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిద్దయ్య, నాగరాజు చిత్రపటాలకు ఎస్ఐ కృష్ణయ్య పోలీస్ అధికారులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కేశవరెడ్డి,పోలీసు అధికారులు మల్లేష్, రామచందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద డాక్టర్ జడల అమరేందర్ ఆధ్వర్యంలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో చలివేంద్రాలను స్వచ్ఛందసంస్థలు, వ్యాపారసంస్థలు ప్రారంభించాలని కోరారు. డాక్టర్ జడల అమరేందర్ ఈ ఏడాది ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఎర్లీ బడ్ స్కీమ్ క్రింద మున్సిపల్ పనులలో 5 శాతం రాయితీ

నవతెలంగాణ-భువనగిరి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అనగా 2025-26 కి ఆస్తిపన్ను చెల్లించువారికి ఎర్లీ బడ్ స్కీమ్ క్రింద 5శాతం శాతం రాయితీ అవకాశం కల్పించారని మున్సిపల్ కమిషనర్ శుక్రవారం కోరారు. ఇది కేవలం ఏప్రిల్ 30 వరకు మాత్రమేని, ఒక వేల పాత బకాయి ఉన్నట్లయితే వారు బకాయి మొత్తం 2024-25 వరకు వెల్లించిన తదుపరి వారికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి 5శాతం రాయితీకి అర్హులవుతారన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామప్రజలకు రేషన్ షాపు ద్వారా గ్రామపంచాయతీ సెక్రెటరీ ఇందిరా సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యల ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందనపల్లి గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వయోవృద్ధులను వేధించొద్దు

- డీసీపీ అక్షయ్‌యాదవ్

నవతెలంగాణ-భువనగిరి



వయోవృద్దులను వారసులు వేధించకుండా ఉండాలని యాదాద్రి భువన గిరి జిల్లా డీసీపీ అక్షయ యాదవ్ విజ్ఞప్తి చేశారు, శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆల్ సీనియర్ సిటిజన్ 2007 చట్టం యొక్క నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీని డీసీపీ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ చట్టంపై అందరికీ అవగాహన కల్పిస్తామన్నారు.ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తల్లితండ్రుల పోషణ, సంరక్షణ చేసే బాధ్యత వారసులదేనని తెలిపారు. తల్లిదండ్రులను పరిరక్షణ వారి నివేదిస్తే ఆల్ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి మెర్రగుంట వెంకటేశం, కోశాధికారి చరాయి నర్సింగరావు, సంయుక్త కార్యదర్శి పాశం రాములు, బొడ్డు ధర్మయ్య, బుగ్గ కృష్ణమూర్తి, పసల రోమన్ పాల్గొన్నారు.

నిత్యదీపారాధన కోసం నూనె అందజేసిన ఇడెం శ్రీనివాస్

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిత్య దీపారాధన కోసం స్థానిక ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇడెం రాధ లు దేవాలయ పూజారి వనం వెంకటేశంకు తాటిపాముల స్వామి సమక్షంలో సుమారు రూ. 5700 ల విలువ గల 3 కాటన్ల నూనెను అందజేశారు.

ఉద్యమఆకాంక్షలు నెరవేర్చడంలో రాజకీయ పార్టీలు విఫలం

నవతెలంగాణ-బీబీనగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి వరంగల్ వరకు నిర్వహిస్తున్న చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలో చైతన్య యాత్రకు మండల కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 14 ఏండ్లవుతున్నప్పటికీ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబానునాయక్, జిల్లా అధికార ప్రతినిధి సోమారం శంకర్ ,జిల్లా నాయకులు పాశం శంకర్ రెడ్డి, కడెం సాయిలు, బాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



రమాభాయి,బీఆర్.అంబేద్కర్‌ల ఆశయాలు కొనసాగిద్దాం

నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచంలోనే గొప్ప ఆదర్శ దంపతులు మాత రమాభాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌ల ఆశయాలను కొనసాగించాలని దళిత సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం రమాభాయి బాబాసాహెబ్ అంబేద్కర్ పెండ్లి రోజు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు, సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్,బొడ్డు కృష్ణయ్య బాసాని మహేందర్, చిలివేరు రమేష్, బొట్ల రమేశ్, బండారు శివశంకర్, గోపి మహేష్,భూషపక మనీష్, గాయపక పృధ్వీ, దర్గాయి గణేష్ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని రాస్తారోకో

- మోడీ,చంద్రబాబు,నితీష్‌కుమార్‌ల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరి



వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముస్లిములు పెద్దఎత్తున నిరసన శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులుఎండీ అతహర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్,అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ అధ్యక్షులు ఎంఏ రహీం, గ్రంథాలయ చైర్మెన్ అవేస్, నాయకులు ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్,మత పెద్ద మౌలానా ఫెరోజ్ మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం కేవలం ముస్లిం,సమాజాన్ని టార్గెట్ చేస్తూ ముస్లిముల మత స్వేచ్ఛాహక్కులను హరించే విధంగా వక్ఫ్ సవరణబిల్లును అర్ధరాత్రి దాటిన తర్వాత ఉభయ సభలలో పాస్ చేయడం దురదృష్టకరమన్నారు.ఇది ఎన్డీయే ప్రభుత్వం అహంకార చర్య అని హెచ్చరించారు. ముస్లిముల ఓట్లతో గద్దెనెక్కిన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు, బీహార్‌లో నితీష్‌కుమార్ ఈబిల్లుకు మద్దతిచ్చి ముస్లిములను మోసం చేశారన్నారు.దమ్ముంటే వారు ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు వెళ్లి గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.. ఇది కేవలం,వక్ఫ్ బిల్లు పోరాటం కాకుండా,రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధమని స్పష్టం చేసారు.సిక్కులు, క్రైస్తవులు,దళితులు సహా పలువర్గాలు మద్దతు ఇస్తున్నాయని,ఇది మతపరమైన పోరాటం కాదన్నారు. ఈ కార్యక్రమంలో శేక్ మీరా, సలాఉద్దీన్,లయిక్ అహ్మద్ ఆబెద్ అలీ,ఎండీ ఇస్తి యాక్ అహ్మద్ రఫివుద్దీన్ గోరి, అమానతుల్లా,బుర్హాన్ షరీఫ్ షకీల్,జహీద్, ఖలీల్,వాహిద్,సల్మాన్ అన్వార్ ,ఆరిఫ్,యూనుస్, జుబైర్‌రియాజ్‌అహ్మద్, ఇమ్రాన్‌ఖాన్, అక్రమ్, నేహాల్, హఫీజ్,జకీర్ నాయకులు ప్రదీప్,కృష్ణారెడ్డి,శివ పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన నాగరిగారి ప్రీతం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరిలోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల వివరాలను, అట్టి వివరాలు నమోదు రిజిస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులముల సేవ సహకార సంస్థ చైర్మెన్ నాగరిగారి ప్రీతం శుక్రవారం తనిఖీ చేశారు. దరఖాస్తు సమర్పించు దరఖాస్తుదారులతో చర్చించి వారికి దరఖాస్తు చేయుటలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆర్డీఓ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని ఆర్డీఓలు,తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ప్రెస్‌మీట్‌లో ఆమె మాట్లాడారు.ఈ రాజీవ్ యువ వికాసంపథకానికి రేషన్ కార్డు లేని వారు మాత్రమే ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు.రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. రూ.లక్ష, రూ.2లక్షలు, యూనిట్లకు అతి తక్కువ దరఖాస్తులు వచ్చినాయని, ఆ యూనిట్లకు సబ్సిడీ అధికంగా యున్నందున, ఆ యూనిట్లకు దరఖాస్తు చేయాలని కోరారు.రూ.5లక్షల విలువతో బ్యాంకు సంబంధం లేకుండా చిన్న తరహా యూనిట్లకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పథకం పట్ల ఏమైనా సందేహాలు లేదా ఇతర వివరాలకు మండల ప్రజా పరిషత్, పురపాలక సంఘం కార్యాలయంలో లేదా జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యా లయంలో సంప్రదించాలని అన్నారు. తదుపరి హన్మాపూర్ గ్రామంలోని కోళ్ల ఫారముల సముదాయంలోని లబ్ధిదారుల కుటుంబాలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్‌సుందర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ దినాకర్, ఏఈఓ బాల్‌సింగ్, సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మోటకొండూరు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండవ పీఆర్సీని వర్తింపజేసి కనీసవేతనం రూ.18వేలివ్వావని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆ సంఘం ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధికారి సూపరింటెండెంట్ డి.యశోదకు నిరవధిక సమ్మె నోటీస్‌ను గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని కార్మికులను వెట్టి చేయిస్తూ వారికి ఇచ్చే కనీస వేతనం సక్రమంగా సమయానికి ఇవ్వకపోవడంతో అప్పులు పుట్టక పస్తులుగా ఉండాల్సి వస్తుందన్నారు.సీఎం స్పందించి వేతనాల చెల్లింపు ప్రక్రియలు జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారని, పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 2025 నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారని, కానీ ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పంచాయతీ కార్మికుల వేతనాలపై 2025-2026 సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించ లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి ,మారిపోయిన అశోక్, వంగపల్లి బాబు, కృపాకర్, ఆడెపు శ్రీధర్, బొట్ల అరుణ, వంగపల్లి ఉపేంద్ర,కొంపెల్లి ఎల్లమ్మ, బొట్ల మైసయ్య, సుదర్శన్, గణేష్, రవి ఉన్నారు.

చేనేత కార్మికుల ఉసురు తీయొద్దు

- చేనేత మగ్గాలను సందర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



చేనేత కార్మికులకు చేయూత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రద్దుచేయడం వల్ల చేనేత కార్మికులు బతకలేని స్థితి దాపురించిందని రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్‌తో కలిసి భూదాన్ పోచంపల్లి పట్టణంలో పలు చేనేత కార్మిక గృహాలను సందర్శించారు.మగ్గాల పని తీరును చేనేత కార్మికుల స్థితిగతులను వారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేసి వారికి మరింత మేలు చేయాలన్నారు. ఉన్న పథకాలు రద్దు చేసి చేనేత కార్మికుల ఉసురు తీయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల మాదిరిగానే రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. సంక్షోభంలో కూరుకుపోతున్న చేనేతను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక మాజీ వైస్‌చైర్మెన్ బత్కా లింగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి చిలువేరు బాలనర్సింహ, యువజన నాయకులు చింతకింది కిరణ్, సీతా శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జడల అమరేందర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ జడల అమరేందర్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి శాలువాలు,పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. శుక్రవారం స్థానిక మమత క్లినిక్ ఆవరణలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ జడల అమరేందర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆంజనేయులు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవీ.కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్,నాయకులు ఇట్టబోయిన గోపాల్, జనగామ పాండు, కేశవపట్నం రమేష్,మాజీ ఎంపీపీలు సుబ్బురు బీరు మల్లయ్య, అతికం లక్ష్మీనారాయణ, పిట్టల అశోక్,మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురంగా తహసీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సంస్థాన్‌నారాయణపురం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఎం.కృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సీ బ్లాక్ సూపరిం టెండెంట్‌గా బదిలీ అయ్యారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



రాష్ట్రంలోని ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాప్‌ల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండలకేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేసి ప్రారంభించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా (మోడల్) ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సన్నబియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా అందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య,పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి,వైస్‌చైర్మెన్ జహంగీర్, ఎంపీడీవో రాములునాయక్,ఎంపీఓ పద్మావతి, ఆర్ఐలు మల్లికార్జునరావు,వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ శ్రీరాములు, పీఏసీఎస్ సీఈఓ యాసకిరణ్‌రెడ్డి,రేషన్ డీలర్ చెరుకు శోభ, పీఏసీఎస్ డైరెక్టర్ తండ నరసింహ, నోముల వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు పైళ్ళ దామోదర్‌రెడ్డి, నోముల యాదగిరి, రంగ స్వప్న,మాజీ జెడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ ,మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్ పాల్గొన్నారు.

ఉత్తమ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్‌గా సర్టిఫికెట్ పొందిన కరకాల సుదర్శన్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన ఎల్ఐసీలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న కరకాల సుదర్శన్‌కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధినేత, ఫౌండర్, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హోటల్ గ్రాండ్ మినార్వ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యక్తుల నైపుణ్యతకు సంబంధి ంచిన 50 రోజుల ఆన్‌లైన్, రెండు రోజుల ఆఫ్ లైన్ సెషన్ ట్రైన్ ది ట్రైనర్ శిక్షణ అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సుదర్శన్ మొదటి స్థానంలో నిలిచారు. తెలంగాణ ఈ కార్యక్రమంలో సినీ నటుడు, వక్త, రచయిత, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్‌తో పాటు ఇంపాక్ట్ నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కే.మాధవి, ఎల్ రమేష్, మహేందర్, వీవీ రమణ, విజయ్, శివ మెంటార్స్ కో మెంటర్స్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కరకాల సుదర్శన్ మాట్లాడుతూ... నేటి సమాజంలో చాలా మంది యువతీ, యువకులు విద్యార్థి దశలో వారి యొక్క జీవిత లక్ష్యాలను ఎంచుకోవడంలో ఇబ్బంది పడుతున్నా రన్నారు. వాళ్లకు తెలియకుండా వాళ్లలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో మున్ముందు నిర్వహిస్తామన్నారు. శిక్షణా కాలంలో సహకరించిన మా టీం మెంటార్స్ కోమెంటర్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ స్వచ్ఛందంగా పని చేస్తుందని తెలంగాణ పాఠశాలలు, కళాశాల యజమాన్యం మా సేవలను ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.





14న మహా బైక్‌ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో జరుగు మహా బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక వలిగొండ మండల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో సామాజిక ప్రజాసంఘాల మండల విస్తృత సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నగేష్ ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవంగా 14వ తేదీ రోజు జరిగే మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. తహసీల్దార్ ఆఫీస్ ప్రాంగణానికి చేరుకోవాలని తహసీల్దార్ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలేసి నివాళులర్పించాలన్నారు.పట్టణంలోని ఎస్సీకాలనీ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో సభ ఉంటుందన్నారు.ఈ సమావేశంలో సిర్పంగిస్వామి,సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య,పెరుమాండ్ల యాదగిరి, రాపోలు పవన్ కుమార్,దుబ్బ రామకృష్ణ, సంగిశెట్టి క్రిస్టఫర్, శీలంస్వామి, దుబ్బలింగం, కాశమల్ల శేఖర్,చేగురి అజయ్,సలిగంజిభిక్షపతి, మస్కు నరసింహ, జోగు అంజయ్య, పోలేపాక మత్స్యగిరి,ఎడవెల్లి అనిల్,కందుల అంజయ్య, పోలేపాకకుమారస్వామి,ఏటెల్లి నర్సింహ,సుద్దాల సాయికుమార్,సూరారం మధు,పల్లెర్ల మధు, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కలు,కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



అంకిరెడ్డిగూడెం గ్రామంలో వీధి కుక్కలు,కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలని జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం అన్నారు. శుక్రవారం అంకిరెడ్డిగూడెం గ్రామంలో గొర్రెల మందలపై పడి గొర్రెలను మేకలను చంపేస్తున్నాయన్నారు. గ్రామంలో కుక్కల, కోతుల బెడదను నివారించాలని, గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు భీమనగాని బాలరాజు, నాయకులు బర్మా లింగస్వామి, బర్మా బంజారా, బెడద మల్లేశం, బెడద శ్రీనివాస్, ఎర్రగోని శ్రీనివాస్, దండగ జంగయ్య ,యాదయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి అనుబంధ దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ పునర్‌ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో భాగంగా విష్వక్సేన ఆరాధనా, పున్యాహవాచణం, మూలమంత్రం హోమాలు, ద్వారబలి, యంత్ర, ఇత్తడి తొడుగుతో కూడిన ధ్వజస్థంభ ప్రతిష్ఠాపనను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట భక్తులకు అల్పాహారం అందించడం అభినందనీయం

నవతెలంగాణ-రాజపేట

యాదగిరిగుట్ట లోని 40 సంవత్సరాల చరిత్ర గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం భక్తులకు ఉచితంగా అల్పాహారం అందించడం అభినందనీయమని రెండు రాష్ట్రాల ఆర్యవైశ్య భక్తులు ప్రశంసిస్తున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాలకవర్గసభ్యులు ఆర్యవైశ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ తర్వాత. అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సత్రం ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కార్యదర్శి ఉప్పల రమేష్, సంయుక్త కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, భూపతి రాజు, కాచారం ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, లంకలపల్లి శ్రీనివాసులు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమస్త తెలుగు వేదిక
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

ఆత్మ విశ్వాసం కలిగి వుండాలి

నవతెలంగాణ-మునగాల

ఆడపిల్లలు మరింత ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని షీ టీం కోదాడ ప్రతినిధులు జ్యోతి, కృష్ణ అన్నారు. శుక్రవారం తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థినీలకు గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అనే అం శంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బాలికలు ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం కలిగి ఉండాలన్నారు. నిత్యజీవితంలో ఎదురవుతున్న సమస్యలను స్వ తహాగా పరిష్కరించుకునే సామ ర్థ్యం పెంపొందించుకోవాలని సూ చించారు.నేడు ఆడపిల్లలకు ఎ దురవుతున్న సమస్యల పై తా ము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రతి నిధి సురేష్ మాట్లాడుతూ ఆడ పి ల్లల మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందు బాటులో ఉంటామన్నారు. పాఠ శాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది, ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి సైదులు, పాఠశాల గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ కన్వీనర్ కె. గాయత్రి, ఉపా ధ్యాయనీ, ఉపాధ్యాయులు సిహెచ్ వాణి, కె.రామలింగ చారి పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని చైతన్య పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులు కలెక్టర్గా, విద్యాశాఖ మంత్రిగా , కరెస్పాండెంట్గా వ్యవహరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ చిన్నతనంలో ప్రోత్సహించిన పాత్రలు నిజజీవితంలో కూడా ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు కరెస్పాండెంట్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు



● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలంలో గురువారం జిల్లాలో కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు, వడగళ్ల వానతో, నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవార దయ్యంబండతండాలో గురువారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు , వడగళ్ల వానకు వరిచేలు, మామిడి తోటలు కాయగూరల పంటలు, మిర్చి వంటి కొన్ని రకాల పంటలు వేసినందున్న చేతికి వచ్చిన పంటలు రైతులు నష్టపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని తెలిపారు. నష్టపోయిన పంట పొలాలు, తోటలను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో, క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలిస్తున్నారన్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యనాయక్ , హార్టికల్చర్ అధికారి సుభాషిణి,ఎంపీడీఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్గా పాలేటి నాగేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ బార్ అసోసియేషన్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్గా పాలేటి నాగేశ్వరరావు నియమితులయ్యారు.బార్ అసోసియేషన్కు 2025 మార్చి నుంచి 2026 మార్చి వరకు నూతనంగా ఎన్నుకునే కమిటీకి ఎన్నికలు నిర్వహించేందుకుగాను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్గా పాలేటి నాగేశ్వరరావుతో పాటు సహాయ ఎన్నికల ఆఫీసర్లుగా మంద వెంకటేశ్వర్లు, మాధవరపు రామకృష్ణలను నియమించినట్లు కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రమోషన్తో బాధ్యతలు కూడా పెరుగుతాయి

● ఎస్పీ నరసింహ

నవతెలంగాణ-సూర్యాపేట



ఉద్యోగోన్నతితో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలుకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ నర్సింహా అన్నారు. జిల్లాలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్లకు ఏ.ఎస్సైలుగా ప్రమోషన్ లభించిన సందర్భంగా శుక్రవారం స్థానిక యస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్పీ వారికి మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రమోషన్ పొందిన వారిలో వెంకన్న, మల్లయ్య, గౌరీశంకర్, సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ లు వున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలి

నవతెలంగాణ-హుజూర్నగర్

న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టం చేసిఅమలు పరచాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు శుక్రవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది నూతి సురేష్ పై జరిగిన దాడిని ఖండించారు తన విధులను బహిష్కరించి కోర్టు ప్రాంగణంలో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో న్యాయవాదులపై భౌతికదాడులు అధికమయ్యాయని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ముఖ్యంగా న్యాయవ్యవస్థకు గొడ్డలి పెట్టు అన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, సుంకరి ప్రదీప్తి, తెప్పని శ్రీలక్ష్మి, చేకూరి శృతి, కుక్కడపు బాలకృష్ణ, ధూళిపాల శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, ఉదారి యాదగిరి, బానోతు శ్రీను నాయక్, నాగూర్ పాషా, శివ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్లో సెయింట్జాన్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఇటీవల సుచిర్ఇండియన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో పట్టణంలోని సెయింట్జాన్స్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ కె. దీపక్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు,జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్, కీర్తన రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు, ప్రసన్న రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 3వ ర్యాంక్లు సాధించారని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు.

పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ



● ఎమ్మెల్యే వీరేశం

నవ తెలంగాణ నకిరేకల్

పేదల ఆకలి తీర్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న అర్హత కలిగిన వారికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమంలో లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు.వచ్చే సంవత్సరం నాటికి ఈ గ్రామంలో నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఇండ్లు లేని పేదవారికి ఇండ్లలను కేటాయిస్తామన్నారు. రాజీవ్ యువవికాసం కింద యువకులకు లోన్లు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ఎస్కే జమీరుద్దీన్, వ్యవసాయ అధికారి ఎండి జానీమియా పాల్గొన్నారు.

మేకల నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పెద్దవూర

గుర్రంపోడు మండలం వద్దిరెడ్డి గూడెంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. శుక్రవారంవారి నివాసం లోనల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూమేకల నాగిరెడ్డి మృతి బాధాకరం అని,వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,ధర్మాపురం తాజా మాజీ సర్పంచ్ చింత రెడ్డి యాదగిరి రెడ్డి,రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు రాజేష్ రెడ్డి,మండల బి.ఆర్.యస్ నాయకులు సైదీరెడ్డి,వేముల యాదయ్య,మేకల కోటిరెడ్డి,శ్రీరాములు,ఆవుల కుమార్ యాదవ్, వద్దిరెడ్డి లక్ష్మా రెడ్డి,షేక్ అమీర్,వంగూరి మహేష్, అంజి,తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కట్ట అనంత రెడ్డి

నవ తెలంగాణ-క్లాక్ టవర్

నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టులో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికలో అధ్యక్షునిగా కట్ట అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద నగేష్ గెలుపొందారు.

ఎంజీ యూనివర్సిటీలో రెండు రోజుల శిక్షణ

నవతెలంగాణ- నార్కట్ పల్లి

కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ ఎంసీఏ విద్యార్థులకు ఎబిలిటీ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాల పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. శిక్షకులు రామ్ మనోజ్ భాస్కర్ విద్యార్థులకు మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమములో విభాగఅధిపతి ఎం.జయంతి పాల్గొన్నారు

సింధు మృతికి నివాళి

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన దేశ బోయిన సింధు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్న రాజ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి చెవిగోని శంకర్, చింతమల శ్రీనివాస్, వంటపాక సుందర్, మిథున్, బొడ్డు వెంకన్న, పాలడుగు ఏసు, బొట్టు శీను ఉన్నారు.

శ్రీ సరస్వతిలో పది విద్యార్థులకు వీడ్కోలు

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఈ సందర్భంగా పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని, ఉపాధ్యాయులు, తమ స్నేహితులతో గడిపిన మధుర స్మృతులను, అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల వ్యవహర్త మారుపాక నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించి మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుజ్జ -గుడిమల్కాపురం రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలి

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని గుజ్జ నుంచి గుడిమల్కాపురం వరకు ఉన్న ఆర్అండ్బీ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలని సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు.మండలంలోని గుజ్జ గ్రామంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చెన్నకేశవస్వామి జాతరకు హాజరైన సందర్భంగా శుక్రవారం 'నవతెలంగాణ'తో మాట్లాడారు.చౌటుప్పల్ నుంచి గుడిమల్కాపురం వరకు డబుల్ రోడ్డుగా ఉన్నప్పటికీ గుడిమల్కాపురం నుంచి గుజ్జ వరకు ఉన్న సింగిల్ రోడ్డు గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉందన్నారు.గుజ్జ నుంచి పలివెల వరకు ఉన్న రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలన్నారు.ఇటు నల్లగొండకు అటు హైదరాబాదు పోయేందుకు గుజ్జ గ్రామప్రజలు గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.గుజ్జ నుంచి చలిమెడ, ఏపూరి రోడ్లకు వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.ఈ రోడ్లతో పాటు మునుగోడు నియోజకవర్గంలో అనేక గ్రామాలకు వెళ్లేందుకు ఉన్న అంతర్గతరోడ్లను మరమ్మతు చేయాలని,సింగిల్గా ఆర్అండ్బీ రోడ్లను డబుల్రోడ్లుగా నిర్మాణం చేపట్టాలని కోరుతూ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రాలు పంపానన్నారు.అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

గ్రూప్స్లో మెరిసిన యువ విద్యార్థిని

మొదటి ప్రయత్నంలో విజయం

కలెక్టర్ కావడమే లక్ష్యం: జువేరియా

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు.ముఖ్యంగా ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని పొందాలంటే ఎంతో శ్రమపడాలి. లక్ష్యం,పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చని ఓ యువ విద్యార్థిని నిరూపించింది. డిగ్రీ పూర్తి కాగానే గ్రూప్-1నోటిఫికేషన్ పడగా దానికి దరఖాస్తు చేసుకోనిసొంతంగా ప్రిపేర్ అయి మొదటి ప్రయత్నంలోనేవిజయం సాధించి తోటి అభ్యర్థులకు స్ఫూర్తిగానిలిచింది. ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించింది. భవిష్యత్తులో కలెక్టర్ అయి పేద ప్రజలకుసేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొంది.

ఆ యువ విద్యార్థిని విజయ గాధ..

నల్లగొండ మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కు చెందిన చిరువ్యాపారి ఎండి.మౌజంఅలీ, అమీనాబి రెండవ కుమార్తె జువేరియా ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 465.5 మార్కులతో మల్టీ జోన్-2లో6వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో వ ర్యాంకుసాధించింది. 1-వ తరగతి వరకు పట్టణంలోనిబంగారుగడ్డలో కైరలి స్కూల్లో, 8-10వ తరగతిలో చైతన్యనగర్లోని ఆదిత్య స్కూల్లో చదవగా, పదవ తరగతిలో 10జీపీఏ సాధించింది. కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్లో ఎంపీసీ విభాగంలో 989మార్కులు సాధించిటాప్ ర్యాంకర్గా నిలిచింది. ఆమె సాధించిన మార్కులకు గాను 2020-23లో కేం ద్ర ప్రభుత్వంసంవత్సరానికి రూ.లక్ష చొప్పున మూడు సంవత్సరాల డిగ్రీకి రూ.3లక్షల స్కాలర్షిప్ను అందించింది. 2023లో హైదరాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ మార్స్ పూర్తి చేసుకోని అత్యుత్తమ ఫలితాలు సాధించి యుజీసీ ఛైర్మన్ జగదీష్ చేతుల మీదుగా గోల్డ్మెడల్ తీసుకుంది. 2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ పడగా దరఖాస్తు చేసుకోని ప్రిపేర్ అయ్యింది. మౌజం అలీ మొదటి కుమార్తెసుమయ్య పర్వీన్ ఇంటర్మీడియ్ పూర్తి కాగానే టీటీసీ ద్వారా డీఎస్సీ రాసి ఉర్దూ మీడియంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించి ప్రస్తుతం కోదాడ ఉర్దూ మీడియం పాఠశాలో ఎస్జీటీగా పనిచేస్తుంది.

సొంతంగానే ప్రిపరేషన్

గ్రూప్స్కు ప్రిపేర్ అయ్యే వారు ఆయా కోచింగ్సెంటర్లలో సుదీర్ఘంగా కోచింగ్ తీసుకుంటారు. కాని జువేరియా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే సొంతంగానే ప్రిపేర్ అయి మొదటి ప్రయత్నంలోనేగ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించింది. 465.5 మార్కులతో మల్టీజోన్లో 6వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 162వ ర్యాంకు సాధించింది. రోజుకు 12-14గంటలపాటు చదివింది. నిరంతరం చదవడం, ఇంట్లో కూర్చొనే చోట హాల్లో, బెడ్రూమ్లో, కిచెన్లో తమకు అవసరమైన మెటీరియల్ను చాట్లో పొందుపరుచుకోని గోడలకు అంటించి నిత్యం చూస్తూ ఉండేది. కూర్చున్నా, నిల్చున్నా ఆ చాట్లను చూసుకోని అందులో ఉన్న విషయాలను ఒకటికి రెండుసార్లు నెమరు వేసుకునేది. దీనికి తోడు యూట్యూబ్, నెట్ ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించుకోని ప్రిపేర్ అయ్యింది. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి గ్రూప్-1 యువ ఉద్యోగిగా నిలిచింది.

కలెక్టర్ కావడమే లక్ష్యం...

గ్రూప్-1 సాధించడం ఎంతో సంతృప్తినిచ్చింది. ముఖ్యంగా చదవాలనే తపన, ఇష్టం, పట్టుదల గ్రూప్-1 సాధించేందుకు ఎంతో ఉపయోగపడింది. డిగ్రీ పూర్తయ్యే వరకు గ్రూప్స్ రాస్తానని అనుకోలేదు. డిగ్రీ పూర్తికాగానే నోటిఫికేషన్ రాగానే దరఖాస్తు చేసుకున్నా. ఆ వెంటనే దానికి అవసరమైన మెటీరియల్ను యూట్యూబ్, నెట్ ద్వారా సేకరించుకున్నాను. ఆయా మెటీరియల్స్ను హైద్రాబాద్ నుంచి తెప్పించుకోని రోజుకు 12-14గంటలు చదివాను. నేను కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవలు అందిస్తా. నా విజయం వెనుక నా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది.

ప్రజా పాలన ... కాంగ్రెస్ దౌర్జన్యమా ... పోలీసుల రాజ్యమా..!

● విద్యార్థులపై లాఠీచార్జి దుర్మార్గం..!

నవతెలంగాణ-బొమ్మలరామారం



సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకొని కాంట్రాక్టర్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని జీవవైవిధ్యాన్ని కాపాడాలని బీఆర్ఎస్ మండల యువజన విభాగ జనరల్ సెక్రెటరీ మెగావత్ జైపాల్నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హెచ్సీయూ భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణారహితంగా, దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవి కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్నారు. హైకోర్టు వద్దన్నా వినకుండా అడవిని విధ్వంసం చేయడం నరికాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ నాయక్,కంచల్ తండ గ్రామశాఖ అధ్యక్షుడు,సుమన్ నాయక్, గోవిందు తండా యూత్ అధ్యక్షుడు శ్రీధర్ నాయక్, రాజు నాయక్, రమేష్నాయక్, నరేందర్నాయక్ పాల్గొన్నారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



రైతులు ఆందోళనకు గురికావొద్దని, ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.గత ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం చేరుకొని నెలల తరబడి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూసేవారని, అలా కాకుండా కోతలు ప్రారంభమైన వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.రైతులు ఇబ్బంది పడొద్దన్నది మాప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, తహసీల్దార్ లాల్బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకుబ్నాయక్, ఏపీఎం రాంప్రసాద్, పీఏసీఎస్ ఛైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, గుత్తా నరసింహారెడ్డి, పిట్ట రాంరెడ్డి, వెంకట్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థినికి ఉపాధి కల్పించడమే ధ్యేయం

● కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ డా.నీలా సత్యనారాయణ



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రతి విద్యార్థినికి ఉద్యోగ ఉపాధి కల్పించడమే తమ కళాశాల ధ్యేయమని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ డా.నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కిట్స్లో నిర్వహించిన బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థినిల స్వాగతోత్సవ వేడుకలో వారు మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు మాట్లాడుతూ కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ మాట్లాడుతూ, కళాశాలలో చదువులతోపాటు కరికులం కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపకులతో పాటు ల్యాబ్లు డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ ఓడీలు ఎన్ రమేష్,నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడటౌన్



వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అవసరాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు, బాటసారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నేటి నుండి వేసవి కాలం పూర్తయ్యేంతవరకు తాగునీరు పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యధా సుధాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వేంపాటి వెంకటేశ్వరరావు, యాదా శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, ప్రకాష్ రావు, ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల పట్ల జాగ్రత్తగా ఉండాలి

● జిల్లా తూనికలు, కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-రామన్నపేట



వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసిన సందర్భంలో తునికలు, కొలతల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా తూనికల కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాల్లోని కాంటాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు తూనికలు, కొలతలలో మోసాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితిలో ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ధ్రువీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను నియోగించరాదనిసూచించారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని, తేడాలుంటే నిగ్గదీసి అడగాలని సూచించారు.వెంటనే సంబంధిత తూనికలు కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

నష్టపోయిన పంట పొలాలు, మామిడి తోటలను సందర్శించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-తుర్కపల్లి



అకాల వర్షానికి తుర్కపల్లి మండలంలో అతలకుతలం అయిన వ్యవసాయ పంటలను,మామిడి తోటలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సందర్శించారు.ఈ అకాల వర్షం వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి,వడ్లు,మామిడితోటలో మామిడి కాయలు నెలరాలయి, దీంతో ఆ రైతులను ఎమ్మెల్యే ఓదార్చారు. వారి పంట పొలాలను మామిడి తోటలో కలయ తిరుగుతూ సందర్శించి ప్రభుత్వం వైపున,తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం కురిసిన వర్షాలకు తుర్కపల్లి మండలంలో భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు.దయ్యం బండ ,తుర్కపల్లి, మంచి రోని మామిళ్ల గ్రామాల్లో,పంట పొలాలు,మామిడి తోటల్లో తీవ్ర నష్టం జరగడం బాధాకరమన్నారు.కలెక్టర్,సంబంధించిన అధికారులు నష్టపోయిన పంటను అంచనా వేసి అధికారులు ప్రభుత్వానికి రిపోర్టు అందిచాలని తెలిపారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్రెడ్డి,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్రెడ్డి,తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి,విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



స్థానిక భవానీ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన చండూరు నాగ కంప్యూటర్ ప్రొపరేటర్ వెంకన్న కుమార్తెలు, కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, కొత్తపట్టి సతీష్, బొడ్డు సతీష్, తెలుకుంట్ల జానయ్య, కేసాని శ్రీధర్‌రెడ్డి, వడ్డేపల్లి గోపాల్ గౌడ్,గంట శ్రీను,పున్న సైదులు,ఎరుకల వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యాలయంలో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండలకేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో శుక్రవారం వీడ్కోలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తౌర్ర విష్ణు, కరస్పాండెంట్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ పదేండ్ల పాటు తమతో కలిసిమెలిసి ఉండి పాఠశాలను వీడి వెళ్తున్నందుకు బాధగా ఉందన్నారు. చదువును కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య,జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి,డాక్టర్ మజ్జిగ లక్ష్మణ్,రిటైర్డ్ ఉపాధ్యాయులు పరకాల నరసయ్య, ఉపాధ్యాయులు యాసీన్, సుధాకర్, లలిత, మాధవి, మహేశ్వరి, సంతోష పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా చెరువు మట్టి తరలింపు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి



క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల నాయకుల సహకారంతో మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మట్టి మాఫియా జోరుగా సాగుతోంది. ఏకంగా ఇటుక బట్టీల తయారీ కోసం ఖమ్మం ప్రాంతానికి చెందిన వ్యక్తి స్థానికుల కొందరి సహకారంతో రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా జెసిబి సహాయంతో ట్రాక్టర్లలో గ్రామంలోని చెరువు మర్రికుంట నుండి పెద్ద ఎత్తున మట్టిని తరలించాడు. నిబంధనల ప్రకారం మట్టిని తరలించాలంటే మత్స్యశాఖతో పాటు గనుల శాఖ రెవెన్యూ శాఖల అనుమతి తీసుకోవడంతో పాటు పన్ను చెల్లించి మట్టిని తరలించాలి,ఇవేమీ లేకుండా ఇక బట్టీలు తయారు చేసే వ్యక్తి కొందరి జేబులు నింపి,వారి యొక్క నోరును నొక్కి వేస్తున్నాడు.దాదాపుగా 300 పైగా ట్రాక్టర్లతో నల్లమట్టిని ఇటుక బట్టీల తయారీ కోసం వినియోగిస్తుండడంతో గ్రామంలో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇంత పెద్ద మొత్తంలో మట్టి దోపిడీ జరుగుతుంటే గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారని అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తతంగం అంతా అధికారుల కనుసన్నుల్లో జరుగుతుందని అనుమానాలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.ఎక్కడో ఖమ్మం ప్రాంతానికి చెందిన వ్యక్తి గ్రామానికి వచ్చి ఇటుక తయారీ కోసం ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు లేకుండా నల్లబట్టిని తరలించడంపై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి మట్టి అక్రమ రవాణా జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇరిగేషన్ ఎఈఈ అంబటి హరీష్ వివరణ

అన్నారం గ్రామంలోని మర్రికుంట నుండి ఇటుక బట్టీల వ్యాపారి అక్రమంగా మట్టిని తరలించిన విషయం తమ దృష్టికి రాలేదని, గత రెండు మూడు రోజుల నుండి కెనాల్ పనులపై ఉండడం వల్ల దృష్టి సారించలేదని, మట్టి తరలించిన విషయంపై పూర్తి దర్యాప్తు జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భువనగిరికి విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ నాగరిగారి ప్రీతం

- స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు అధికార బృందం

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర షెడ్యూలు కులాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం శుక్రవారం అధికార పర్యటన నిమిత్తం భువనగిరికి విచ్చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద యాదాద్రి కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా నాగరిగారి ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకుల ఉపాధి కల్పన కోసం సీఎం నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ 6000 కోట్ల నిధులతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామన్నారు. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,ఈబీసీ తదితర వర్గాల యువకుల కోసం ఈ పథకం ప్రారంభించామన్నారు. సాంకేతిక సమస్యలు కొన్ని తన దృష్టికి వచ్చాయని, వాటిని పరిష్కరించి దరఖాస్తు సులువుగా చేసే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.జూన్ రెండవ తేదీనే 5 లక్షల మందికి రుణాలను నేరుగా అందజేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్లు బర్రె జహంగీర్ ,పోతంశెట్టి వెంకటేశ్వర్లు , నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్లు నాగారంశంకర్, పులిగిల్ల బాలయ్య, వీరపాక నరసింహ, పడిగేల ప్రదీప్, కొండాపురం గణేష్, సన్నాయిల రఘు, కుక్క బాల నర్సింహ, గోపి శ్రీనివాస్, పోకలయాదగిరి ఎనగండ్ల సుధాకర్, బరే నరేష్, కనుకుంట్ల కొండలు, నోముల తరుణ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన ..

సీపీఐ(ఎం) జైనచైతన్య పాదయాత్ర విజయవంతం

- పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముట్టడి
- మున్సిపల్ కార్యాలయం ముట్టడికి తరలివచ్చిన మహిళలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు కోరుతూ ఆలేరు పురపాలక సంఘంలో ఇటీవల సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లబ్దిదారులు పురపాలక సంఘ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే మంజూరు చేయాలని ఉదయం 10 గంటలకే లబ్ధిదారులందరూ సీపీఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పట్టణంలోని పేదలు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, పట్టణంలో పాదయాత్ర ఒకరోజు నిర్వహించగా మరొక రోజు మున్సిపల్ కార్యాలయాన్ని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముట్టడించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు, ఇండ్లస్థలాలు, వితంతువు, బీడీ కార్మిక పెన్షన్, వికలాంగ, ఒంటరి మహిళ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు నిర్మించడం కోసం, ఇంటి స్థలం లేని పేదలకు పట్టణంలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని, పేదల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ చేపట్టిన జనచైతన్య పాదయాత్రకి పట్టణ ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి పేదలు ప్రభుత్వ పథకాలు మంజూరు కోరుతూ దరఖాస్తులు తీసుకొని, మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని , ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన కోసం దృష్టి సారించాలని, సుభాష్ నగర్ ,మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని, కాటమయ్య బస్తీ నుండి పెద్దవాగు వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని ,కాటమయ్య బస్తి నుండి జాతీయ రహదారి వరకు రోడ్డు వేసి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న పెద్దమ్మ వాడ ,కుమ్మరి బస్తీలను, రక్షించడం కోసం పెద్దమ్మ గుడి నుండి, ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆలేరు పట్టణ ప్రజల తాగు, సాగునీరు సమస్య తీర్చడం కోసం, తక్షణం ఆలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని చెప్పారు ఆలేరు పెదవాగు పై బ్రిడ్జిని వెడల్పు చేయాలని, ఆలేరులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలని తెలియజేశారు. పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగాసీపీఐ(ఎం) నాయకులు,పై విషయాలను స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు అన్నింటిని స్వీకరించి వాటిని మళ్లీ వెరిఫికేషన్‌కు పంపిస్తామన్నారు. అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చండూరు పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా కారింగు పల్లవి

నవతెలంగాణ-చండూరు



చండూరుకు చెందిన కారింగ్ పల్లవిని పట్టణ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ ఆ విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగోని మాధవి శుక్రవారం జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పల్లవి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

డా.నర్రా ప్రవీణ్ రెడ్డికి విపంచి ఫౌండేషన్ పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి రచయిత, తెలుగు ఉపన్యాసకులు డా. నర్రా ప్రవీణ్ రెడ్డిని ఎంపిక చేసింది. సాహిత్య రంగంలో నర్రా ప్రవీణ్‌రెడ్డి చేస్తున్న కృషికిగాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. ఈ నెల 7న రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖులు హాజరవుతారని సమన్వయకర్తలు తెలిపారు.

సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ది దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, మెగావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-డిండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం గుండ్లపల్లి మండలం గోనబోయినపల్లి, దేవత్‌పల్లి తండా గ్రామ పంచాయతీలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ, మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు సన్నబియం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ గోపాల్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పుష్పలత అన్నారు శుక్రవారం మండలంలోని ఆమనగల్, లక్ష్మీదేవి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఐకెపి నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ధాన్యాన్ని తరలించిన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, సి సి రమణ, కాంగ్రెస్ నాయకులు మాలి కాంతరెడ్డి, సత్తిరెడ్డి, ఎల్లారెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల

పి ఏ సి ఎస్ దామరచర్ల సంఘం ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దామరచర్ల మార్కెట్ సబ్ యార్డులో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు, దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్.తో కలిసిశుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను 2320 ఏ గ్రేడ్‌కు పొందాలన్నారు. కామన్ గ్రేడ్ కు 2300 పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సంఘ కార్యదర్శి వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు, నరసింహ రెడ్డి,నాగునాయక్ , గాలం వెంకన్న, డాక్టర్ సందాల సదానందం, నాగు నాయక్, మధు,వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ పార్వతి మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోతె



పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎండీఓ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు జలగం తిరుపతయ్య నవీన్ ఉపేందర్ స్కైలాబ్ పున్నయ్య సతీష్ కోటయ్య అనిల్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విక్రమ్‌రెడ్డి కన్నుమూత

- నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి రాజకీయాలను శాసించిన సీనియర్ రాజకీయ నాయకులు దాయం విక్రమ్ రెడ్డి(73) శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. అనారోగ్యంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విక్రమ్ రెడ్డి వెంపటి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా 8 సంవత్సరాలు, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సేవలు అందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు, విక్రమ్ రెడ్డి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులర్పించి మాట్లాడారు. వెంపటి గ్రామం గొప్ప రాజకీయ నాయకున్ని కోల్పోయిందని అన్నారు. ఎమ్మెల్యే వెంట డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సుంకరి జనార్ధన్, దాయం సోమిరెడ్డి, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ సత్యనారాయణ గౌడ్, సూదగాని రాజయ్య, రవి ఉన్నారు.

మంచి ఆహారం అందించాలి

నవతెలంగాణ-రామన్నపేట



ఈరోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్యంపై దృష్టి పెట్టి నాణ్యతతో కూడిన మంచి ఆహారాన్ని భుజించాలని కోరుకుంటున్నారు. మంచి ఆహారాన్ని అందించి ప్రజల మన్నలను పొందాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బైరబోయిన లక్ష్మణ్ కుటుంబం నూతనంగా ఏర్పాటుచేసిన అమ్మ ఫ్యామిలీ మల్టిపుల్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు.హోటల్ వ్యాపారం ఒక పవిత్రమైన వ్యాపారమని నాణ్యత, రుచి, సూచితో కూడిన ఆహారం అందించడం ద్వారా ఈ వ్యాపారంలో రాణించవచ్చని, ఆ దిశగా వ్యాపారాన్ని ముందుకు సాగించాలని సూచించారు. నమ్మకాన్ని మరింతగా పెంపొందిం చుకోవడానికి మంచి మాటలతో మంచి ఆహారాన్ని అందిస్తూ ఉండాలన్నారు. భోజనం చేసి వంటలు బాగున్నాయని, సంతృప్తికరంగా ఉందని ఈ సందర్భంగారెస్టారెంట్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, నంద్యాల భిక్షంరెడ్డి, జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, జెల్ల వెంకటేష్, గోదాసు పృద్వీరాజ్, ఎండ్ రెహాన్, బొడ్డు సురేందర్ రావు, రామిని రమేష్, ఎండ్ అక్రం, ఎండ్ జమిరోద్దిన్, కోట సుధాకర్, బైరబోయిన రమేష్, సాల్వేర్ లింగం, కొమ్ము శేఖర్, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు.



ట్రినిటీలో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం లక్కారం గ్రామంలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యుకేజీకి చెందిన 310 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ముగించుకొని 1వ తరగతి ప్రమోట్ అయ్యారు. ప్రమోట్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. పిల్లల ప్రదర్శన చూసి తల్లిదండ్రులు ఉత్తేజితులై వారు కూడా లయబద్ధంగా నాట్యం చేశారు. సెల్ ఫోన్ వాడడం వల్ల లాభనష్టాలను కళ్లకు కట్టినట్టు వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెళ్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



పేదోళ్ల కడుపు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సన్న బియ్యంతో వండిన అన్నం రుచి అమోఘంగా ఉందని ఆయన తెలిపారు. నకిరేకల్ పట్టణానికి చెందిన వల్లాల సైదులు లక్ష్మమ్మ కుటుంబానికి సన్న బియ్యం పథకం ద్వారా 24 కిలోల బియ్యం రావడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం అందజేసిన అభిమానంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆ కుటుంబం శుక్రవారం ఇంటికి పిలిచి అన్నం పెట్టారు. స్వయంగా ఎమ్మెల్యే సామాన్యుల ఇంటికి భోజనానికి రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్న బియ్యం అందజేయడం ద్వారా తమ కుటుంబానికి నెలకు వెయ్యి రూపాయల వరకు మిగులుబాటు ఉంటుందని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. పేదవారికి సన్న బియ్యం పంపిణీ ఒక వరం లాంటిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కాగా ఆ కుటుంబం తమకు ఇల్లు కూడా సరిగా లేదని సైదులు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు విద్య ,వైద్యాన్ని ఉచితంగా అందించాలి




నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యాపార వేత్తలు చెల్లించే పన్నులతో పేద ప్రజలకు విద్య ,వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించాలని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సదుపాయం,విద్యావకాశాలు కల్పించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో ఖచ్చితంగా చెల్లించేది ఉద్యోగులే అన్నారు.ప్రభుత్వానికి ఉద్యోగులు టాక్స్ చెల్లిస్తున్నారు. కాబట్టి వారు కొనుగోలు చేసే ఏ వస్తువు పైన టాక్స్ మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఇతర సంక్షేమ పథకాల కన్నా హాస్పిటల్‌లు పాఠశాలలు కళాశాలలు అందరికీ అందుబాటులో ఉండాలని అన్నారు.ఏ వ్యక్తి వైద్యం అందకుండా ప్రాణాలు కోల్పోవద్దు మరియు డబ్బులు లేవని చదువు మానేసే పరిస్థితి రావద్దన్నారు.ఆరోగ్య వంతులైన విద్యావంతులు ఉన్న సమాజం బావుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో బీసీ సంఘాల నాయకులు పున్న రాములు, నిగడాల లింగయ్య, తిరందాస్ వేణుగోపాల్, పిల్లలమర్రి రవికుమార్, మిర్యాల వినోద్, చిలుకూరు నరేష్, వలిగొండ నరసింహ, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ



కే ఎస్ ప్రసాద్ (లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్) వారి మనవడు ఇవాన్ష్ సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా గ్రంథాలయంలో గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరిబాబు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బి.యం. నాయుడు, తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, సీనియర్ లయన్ లీడర్స్ ముక్కాపాటి వెంకటేశ్వర్ రావు,ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు,కోలా సైదులు ముదిరాజ్,క్యామా వెంకటేశం, సింగు రాంబాబు, కర్ర రాంరెడ్డి, సామా శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి విజయ్ భాస్కర్, పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు

నవతెలంగాణ-మునగాల



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎం ప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కా ర్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 తర్వా త ఎప్పుడైనా సమ్మెకు దిగుతామ ని తెలియజేస్తూ సమ్మె నోటీస్ ను అందించారు. గ్రామ పంచాయతీలలో 40 సంవత్సరాల నుండి పం చాయితీలనే నమ్ముకుని సేవలు చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్ర త లేదని చెప్పారు. కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇంకా కార్మికు లకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారని ప్రకటించా రని వెంటనే కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించా లని కోరినారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూని యన్ జిల్లా సహాయ కార్యదర్శి వాసిమేకల వెంకటేశ్వర్లు, యూని యన్ మండల్ అధ్యక్షులు ఎల్ నాగార్జున, కార్యదర్శి మామిడి వెంకటేశ్వర్లు, నాయకులు ధారా రవికుమార్, శంకర్, షేక్ సైద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ సర్వేయర్లకు ఉపాధి కల్పించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు తిరుమలగిరి మండల లైసెన్స్ సర్వేయర్ చింత రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ కు ముందు సర్వే మ్యాప్ తప్పనిసరి చేసి రాష్ట్రంలో ఉన్న లైసెన్స్ సర్వేయర్ లందరికీ ఉపాధి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా సర్వే తరపున ధన్యవాదాలు తెలిపారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వేశాదారులతో విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఓ ధారాసింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు రిషి, శృతి, విష్ణు సాత్విక్ ,సాత్విక, గణేష్, జిల్లా మండల ఆఫీసర్లుగా ప్రజా ప్రతినిధులుగా పాత్రలు పోషించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాసిత్, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రేణుక, హైమ,సైదులు, వెంకటేశ్వర్లు, సునీత పాల్గొన్నారు.

ముత్తయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-మోతే

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చాట్ల ముత్తయ్య మృతి పార్టీకి ప్రజాసంఘాలకు తీరని లోటని మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య డీవైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి వెలుగు మధు, చేగువేరా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రావిపహాడు గ్రామంలో చాట్ల ముత్తయ్య (80) మృతి చెందాడు. ఆయన గ్రామంలో రైతు కూలీల సమస్యలపై అనేకసార్లు ఉద్యమించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మృత దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన ముత్తయ్య, కొప్పు వెంకన్న, కోడి లింగయ్య, ములకలపల్లి మల్చూరు పాల్గొన్నారు

వ్యవసాయ మార్కెట్ సమస్యలపై వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మార్కెట్‌లోని పలు సమస్యలను వివరిస్తూ మార్కెట్ అభివృద్ధి కొరకై పలు అభివృద్ధి కార్యక్రమాలకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ శాసనసభ్యులు మందుల సామెలు, రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి వారిరువురికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తుంగతుర్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

కుంభం రాములు మరణం సీపీఐ కి తీరని లోటు

నవతెలంగాణ-డిండి

కుంభం రాములు మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం డిండి మండలం కందుకూరు గ్రామ ఆ పార్టీ సీనియర్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కుంభం రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్మారక స్థూపానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కుంభం రాములు చిన్న వయస్సు నుండి భారతకమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ లో చేరి క్రియాశీల సభ్యుడు గా పనిచేస్తూ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కుంభం రాములు ఆశయ సాధన కోసం అందరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనోద్దీన్, గీతా పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కలకొండ కోటయ్య, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి ఇడమోని శ్రీను, ఎండి జమీల్ పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు ఎస్ఐగా సురేష్



నవతెలంగాణ-నిడమనూరు

నిడమనూరు మండల నూతన ఎస్ఐగా ఉప్పు సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ ఐ గోపాల్ రావు ను ఆర్ కి అటాచ్ చేయగా నకిరేకల్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ ఉప్పు సురేష్ ను మండల ఎస్ ఐ గా ట్రాన్స్ఫర్ చేయగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2014బ్యాచ్ కి చెందిన సురేష్ ఈసందర్భంగా మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయనకు ఏఎస్ఐ లు జోజి, రమేష్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మోడల్ స్కూల్ అభివృద్ధి నిధుల పై విచారణ జరపాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం విడుదల చేస్తున్న మోడల్ స్కూల్ అభివృద్ధి నిధులపై విచారణ జరపాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు,నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకులు సిలువేరు విష్ణు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడారు.ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యం తో నిధులను వెచ్చించి విడుదల చేస్తుంటే ఇక్కడ మాత్రం పాఠశాల యాజమాన్యం నిధులను సద్వినియోగం చేసుకోకుండా చోద్యం చూస్తుందని మండిపడ్డారు.బ్యాంక్ ఖాతాల సాకుతో గత ఏడాది నిధులను వెనక్కి పంపించిన దాఖలాలు ఉన్నాయన్నారు.ఈ ఏడాది కూడా నిధులను సద్వినియోగం చేసుకోకుండా చోద్యం చూస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలో సౌకర్యాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని తరగతి గదులకు కిటికీలు లేక కోతుల బెడద తీవ్రంగా ఉన్నదని,ఇన్వెంటర్ సౌకర్యం లేక విద్యుత్ కోతల సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేర్ టేకర్స్ లేని కారణంగా సమస్యలు వస్తే విద్యార్థులు ఇతరులను సహాయం కోరే పరిస్థితి ఉందన్నారు. గుగ్గిల్, నాంపల్లి, గుర్రంపోడు మోడల్ స్కూల్ లకు దీటుగా మర్రిగూడ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేందర్,కర్నాటి శివ గౌడ్,విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాజీవ్ యువ వికాస పథకం కింద అర్హులైన యువత పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,ఈబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎక్కువ మంది లబ్ది పొందే విధంగా నల్గొండ జిల్లాలో యువతకు అవగాహన కల్పించడంలో భాగంగా షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .యడవల్లి గ్రామంలో రాజీవ్ యువ వికాస పథకంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జి.యడవల్లి గ్రామం అత్యంత వెనుకబడిన గ్రామమని, గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకుగాను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తాను గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా అవసరమైతే గ్రామానికి ప్రత్యేక మంజూరీలు ఇవ్వడం పై దృష్టి పెడతామన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, స్థానికత చాలా ముఖ్యమని, ఈనెల 14 లోగా ఈ పథకం కింద ఆర్థిక సహాయం కోరే వారు దరఖాస్తు చేసుకోవాలని, నాలుగు లక్షల రూపాయల వరకు ఈ పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు .దరఖాస్తుతో పాటు, రేషన్ కార్డును జతచేయాలని, ఒకవేళ రేషన్ కార్డులు లేనట్లైతే ఆదాయం, కులం ధ్రువపత్రాలు సమర్పించాలని, స్థానికతహసీల్దార్ 24 గంటల్లో వీటిని జారీచేయాలని పక్కనే ఉన్న తహసిల్దార్ పద్మను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.మన్య నాయక్, ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య, శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎడవల్లి చెరువు అలుగును పరిశీలించారు. అలుగు మరమ్మతుల కోసం తగు ప్రతిపాదనలు పంపించాలని ఆర్డీవోను, ఎంపీడీవోను ఆదేశించారు.



సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో సన్న బియ్యం పంపిణీ పథకం లేకపోయినా బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆకలిని తీర్చడం కోసం వారికి కడుపునిండా భోజనం అందించాలన్న తలంపుతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అవేమీ ఆలోచించకుండా సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. మేనిఫెస్టోలో అమలు చేసిన ఆరు పథకాలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటి అమలు చేయడానికి ప్రభుత్వం ముందు చూపుతో ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ ,మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్,మాజీ ఎంపీటీసీ మైలారం ఈదమ్మ యాదయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు, బొమ్మలరామారం రేషన్ షాప్ డీలర్ బేతాళ సంధ్యా శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి భగవంతరెడ్డి, మర్రి కృష్ణారెడ్డి, మల్లె బోయిన రఘు,అందే మహేష్, షాదుమ్ నగేష్, దాసరి నవీన్,మైలారం ఈశ్వర్ తుడుం నరేష్, దేవతల రాజు జూపల్లి, నరసింహ, భైరబోయిన చంద్రయ్య,బండి బొందయ్య,బండి సత్యనారాయణగౌడ్,నరసమ్మ రామిడి శ్రీనివాసరెడ్డి, దర్శన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యం లారీల్లో వస్తుందని దీంతో ఇక్కడి రైతులకు రైస్ మిల్లు వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి శివారులోని రైస్ మిల్లుల వద్ద రైతులతో కలిసి ఆంధ్రా లారీల ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల, కర్నూలు ప్రాంతాల నుంచి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకు వందల సంఖ్యలో ధాన్యం వస్తుందని దీని వల్ల సాగర్ ఆయకట్టు ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యానికి రైస్ మిల్లర్లు మద్దతు ధర ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం ధర తగ్గించేందుకే పచ్చగింజ, తాలుగింజ ఉందని, తేమ శాతం అధికంగా ఉందని కొర్రీలు పెడుతూ రూ.2100 నుంచి రూ.2200 వరకు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే ఇతర ప్రాంతాల నుంచి లారీల ద్వారా వచ్చే ధాన్యాన్ని అడ్డుకొని మిర్యాలగూడ ప్రాంత రైతులకు మద్దతు ధర అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు కొండయ్య, శ్రీనివాస్, వీరయ్య, ఇద్దయ్య, రామచంద్రు, వెంకటయ్య, వీరస్వామి, గణేష్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

చందుపట్ల ఉత్సవ మూర్తులకు బండపాలెంలో కళ్యాణం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని ఉత్సవమూర్తులను బోయలు పల్లకి సేవలో శుక్రవారం గ్రామమంతా ఊరేగించి కళ్యాణం కోసం బండపాలెం గ్రామానికి మేళతాళాల మధ్య తీసుకెళ్లారు. వందల సంవత్సరాల నుండి చందుపట్ల నుండి బండ పాలెం గ్రామానికి ఉత్సవమూర్తులను తీసుకెళ్లి కళ్యాణం చేసి ఐదు రోజులు ఉత్సవాల తర్వాత చందుపట్ల గ్రామానికి విగ్రహాలను తీసుకురావడం ఆనవాయితీగా వస్తుంది.ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు, బండపాలెం ఆలయ చైర్మన్ మారం బిక్షం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, గోనే నరసింహారావు, పుర ప్రముఖులు, భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

సాగర్‌లో సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో శుక్రవారం నాడు ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని సంఘమిత్ర లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు కూడా నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ఆకాంక్షతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ విషయంలో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం పైలాన్ కాలనీలో సన్న బియ్యం కార్యక్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు నరసింహారావు (చిన్ని బాలాజీ, భాను జయరాం, మంగతానాయక్, పెద్దులు,యోహాన్, సంఘమిత్ర ఈవో వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేసిందని బిజెపి మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరు మండలంలోని బోడంగిపర్తి, తాస్కానిగూడెం గ్రామాలలో బిజెపి పార్టీ అధ్వర్యంలో ప్రజల వద్ద నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు మోసపూరిత ఆరు గ్యారంటీలు (హామీలు ఇచ్చి ప్రజలను మోసంచేసిదన్నారు. అందులో మహిళలకు రూ.2500, రూ.4000 పెన్షన్లు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున బిజెపి పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను జిల్లా కలెక్టర్కు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, బోడంగిపర్తి గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య, వరికుప్పల యాదగిరి, బరిగెల లింగస్వామి,సరికొండ సైదులు, పిన్నింటి నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను శుక్రవారం మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ లెంకలపల్లి గ్రామ శాఖ గుంటోజు పరిపూర్ణ చారి, సీనియర్ నాయకులు రవి, శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు.

20 ఎకరాల్లో నేలరాలిన మామిడి : ఏఓ పద్మజ

నవతెలంగాణ-రాజపేట

మండలంలో గురువారం సాయంత్రం కురిసిన ఈదురు గాలుల వర్షం వల్ల సుమారు 20 ఎకరాల్లోని మామిడి తోట మామిడికాయలు నేలరాలినట్లు వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఉన్నతాధికారులకు అందజేశామని వివరించారు.

వెంకటమ్మ మృతికి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన మైలవరపు వెంకటమ్మ మరణించగా శుక్రవారం ఆమె మృతదేహాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శాసన సభ్యులు వేముల వీరేశం పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య , నాయకులు తడిసిన శ్రీనివాస్ రెడ్డి, మెరుగు నాగరాజు ఉన్నారు.

తారమ్మ చిత్రపటానికి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవనంలో మాజీ వార్డ్ సభ్యురాలు సకినాల తారమ్మ దశదిన కర్మ జరిగింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ -నకిరేకల్

వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వేణు మిల్ స్టోర్స్ సహకారంతో డాక్టర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు వేసవి లో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు తేలకుంట్ల రాజు, ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీకాకోళ్ళ వెంకన్న, కోశాధికారి బ్రహ్మదేవర వేణు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కందగట్ల శ్వేత, ఉపాధ్యక్షురాలు కొండ్లె శైలజ, ప్రధాన కార్యదర్శి రేపాల పరిమళ, కోశాధికారి పబ్బతి స్వాతి, చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి, జోన్ చైర్మన్ గుండా నరేందర్, క్లబ్ సభ్యులు వీరవెల్లి రఘునాథ్, శివకోటి ఆంజనేయులు, ఉప్పల సంతోష్, మీలా సత్యనారాయణ, గుండా శ్రీకాంత్, చందా కృష్ణమూర్తి, కందగట్ల సంతోష్ పాల్గొన్నారు.

భూములు పంచాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని కలిసిన సీపీఐ శ్రేణులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలను పాక గ్రామంలో పేదలకు భూములు పంచాలని కోరుతూ సిపిఐ చేపట్టిన ఉద్యమం దశలవారీగా కొనసాగుతుంది. శుక్రవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావును జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సమక్షంలో పార్టీ సభ్యులు కలిశారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 8 ఖాళీగా ఉన్న భూమి మూడు ఎకరాల దానికోసం పేదలకు ఇంటి స్థలాలు కోరుతూ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డితో కలిసి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

5 కిలోల బియ్యం ఇచ్చేదే మోడీ సర్కారే

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్రంలోని ప్రతి రేషన్ కార్డుదారుడికి ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో 5కిలోల బియ్యాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ అందజేస్తుందని,ఇందుకోసం రూ.10వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పూట్కూరి అశోక్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేషన్ షాపులకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద వస్తున్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారన్నారు.కొత్త రేషన్‌కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేశాక కాంగ్రెస్ నాయకులు రేషన్ షాపులో వద్దకు వెళ్లాలని సూచించారు.సొమ్ము కేంద్రాన్నిదైతే సోకు రాష్ట్ర ప్రభుత్వానిది అవుతోందన్నారు.ప్రతి రేషన్ కార్డుదారుడికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం మాత్రమే ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్‌నాయక్, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవిశంకర్,గుండ్ల గోపాల్, ఎల్లా గౌడ్,పాండు, గణేష్ రాజు, పరమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్ పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తదనంతరం చౌక ధరల దుకాణంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆర్థికంగా కుటుంబానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నార్కెట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం సంబరాలు..!

- రేషన్ షాపుల వద్ద లబ్ధిదారుల క్యూ
- కార్డుదారుల్లో ఆనందం.. వేడుకల పంపిణీ
- బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్టు పడినట్లేనా..!!

జిల్లా.	దుకాణాలు	రేషన్ కార్డులు
నల్గొండ.	997	4,66,008
సూర్యాపేట	741	3,24,172
భువనగిరి.	522	2,16,831

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలకు సన్నబియ్యం అందిస్తామని గతం ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు చేయలేదు. సాధారణ ఎన్నికల్లో పేదలకు సంఘభ్యం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో వచ్చి సంవత్సరన్నర నరకాలంలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేపట్టారు. ఉగాది పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేపట్టగా ఈ నెల రెండు నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తుండగా లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం నెలకొంది. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు సన్న బియ్యం పంపిణీ వేడుకల చేపట్టారు సన్న బియ్యం ద్వారా గతంలో జరిగిన పిడిఎఫ్ బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్ట పడినట్లేనని అధికారులు భావిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో ముఖ్యమంత్రి లబ్ధిదారింట్లో భోజనం చేయనున్నట్లు. పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయాలని సన్న బియ్యం సరఫరాలు అలసత్వం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ఆదేశించారు. సన్న బియ్యం సక్రమంగా అందరికి అందేలా చూడాలని చూపించారు దీంతో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపినని వేడుకల చేస్తున్నారు. రేషన్ కార్డుదారులు సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద క్యూ కడతున్నారు. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు బియ్యం కోసం షాపుల వద్ద వేచి ఉండిమరీ బియ్యం తీసుకుని వెళ్లారు.

నల్గొండ జిల్లాలో 8 బియ్యం నిల్వల గోదాములు



నల్గొండ జిల్లాలో 997 రేషన్ దుకాణాలకు 8 బియ్యం గోదాముల నుండి బియ్యం పంపిణీ జరుగుతుంది. మిర్యాలగూడ, నల్గొండ పెద్దవూర దేవరకొండ నకిరేకల్ నిడమనూరు చండూరు నాంపల్లి మండలాలలో పేదలకు పంపిణీ చేసే బియ్యం నిల్వ కేంద్రాలు (ఎమ్మెల్స్ పాయింట్) ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతినెల 6,750 మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు అందిస్తున్నారు. మిర్యాలగూడ గోదాం పరిధిలో మిర్యాలగూడ వేములపల్లి, మాడుగుల పల్లి, దామరచర్ల, ఆడివిదేవులపల్లి, త్రిపురారం మండలాలు ఉన్నాయి వీటి పరిధిలో 200 రేషన్ దుకాణాలు ఉండగా ఇప్పటి వరకు 70శాతం మెరుకు సంఘభ్యం సరఫరా చేశారు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ కార్డుల వివరాలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 మండలాలలో 10,07,011 కార్డులు ఉండగా 29,82,694 యూనిట్లకు గాను 19 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల కేటాయిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4,66,008 కార్డులు, సూర్యాపేటలో 3,24,172 కార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,831 కార్డులు ఉన్నాయి. గత నవంబర్లో చేపట్టిన ఇంటింటి సర్వేలో 27,753 కార్డులు లేని వారిగా గుర్తించారు. కాగా మండలానికి ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గత నెల జనవరి 26న 7986 మందిని రేషన్ కార్డులకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4976 సూర్యాపేట జిల్లాలో 2100 భువనగిరి జిల్లాలో 910 కుటుంబాలను రేషన్ కార్డుల కోసం ఎంపిక చేశారు. కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ అలా కాలేదు దీంతో కొత్త కార్డుదారులు బియ్యం కోసం రేషన్ షాపులో కెళ్ళి నిరాశగా వెనుక తిరుగుతున్నారు.

పిడిఎస్ బియ్యంకు అడ్డుకట్ట పడినట్లేనా....?

గతంలో రేషన్ షాపులలో దొడ్డు రక్తం పిడిఎఫ్ బియ్యం పంపిణీ చేసేవారు. ఆ బియ్యం నాణ్యత ఉండేందుకు పోషకాలతో కూడిన పోర్టబిలిటీ బియ్యం కూడా కలిపి అందించేవారు ఆ బియ్యం దొడ్డుగా ఉండడం వల్ల ఆ బియ్యాన్ని తినేవారు ఇష్టపడని లబ్ధిదారులు రేషన్ షాపు డీలర్లకు తక్కువ ధరకు బియ్యాన్ని విక్రయించేవారు. పిలోపు ఏడు రూపాయల నుంచి పది రూపాయల వరకు విక్రయించి డబ్బులు తీసుకుని వెళ్లేవారు ఆ డీలరు అభియాన్ని ఎక్కువ ధరకు అక్రమ దళారులకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు ఆ దళారులు అక్రమంగా బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమ దందా చేసేవారు పిడిఎఫ్ అక్రమ దందాపై పోలీసులు రెవెన్యూ అధికారులు అనేక దాడులు చేసి కేసులు నమోదు చేసి పీడి యాక్టులు నమోదు చేసినప్పటికీ అక్రమ దందా అరికట్టలేకపోయారు. ఈపిడిఎస్ అక్రమంగా ఒక మాఫియాల సాగింది.. ఇప్పుడు రేషన్ షాపులలో దొడ్డు రకం బియ్యానికి బదులు సందనకం బియ్యం పంపిణీ చేయడం వల్ల, లబ్ధిదారులందరూ సమయాన్ని తీసుకెళ్లడం వల్ల పిడిఎఫ్ అక్రమ దందా అడ్డుకట్ట పడినట్లేనని అధికారులు భావిస్తున్నారు.

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి,, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రోజారాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను లక్ష అధికారులు చేయడమే ప్రభుత్వ సంకల్పం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను లక్ష అధికారులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందజేసి మాట్లాడారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఎన్ని కష్టాలు ఉన్నా, ఎంత ఖర్చు అయిన మహిళల అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని



ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ప్రజల మనస్సులను కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏ పని చేపట్టినా ఆ పనిపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు వారి మాటలను నమ్మొద్దన్నారు. . 25 ఏండ్లు కొట్లాడి కోర్టు ద్వారా సాధించుకున్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని యూనివర్సిటీ భూమిగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్,ఎంపీడీఓ భూక్యా యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దండిగల సత్తయ్య, పెద్దగోని వెంకటేశం, కర్నాటి లింగస్వామి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న రమేష్, గుత్తా నర్సింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాడూరి జ్యోతి, జెల్ల వెంకటేష్, రెహాన్, రామిని రమేష్, బట్టే సంతోష్ కుమార్, పూస బాలనరసింహ, ఎండి అక్రమ్, శంబాల వెంకటేష్, ఐయిటిపాముల పెద్దులు, మోటే రమేష్, కోట సుధాకర్, లబ్దిదారులు పాల్గొన్నారు.



రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి : కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం- 2025 మార్చి 15న ప్రారంభించారనీ పథకం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పథకంకు దరఖాస్తు చేసుకునే వారికి హెల్ప్ డెస్క్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు..రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ,రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం,రూ.2 లక్షల నుండి 4 లక్షలపి రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణందరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలనపి హెల్ప్ డెస్క్, సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉచిత పాలీసెట్ , టీజీఆర్‌జేసీ శిక్షణ

నవ తెలంగాణు నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కాకతీయ డిగ్రీ , పీజీ కళాశాల, నల్లగొండలో7.నుండి ఉచిత పాలీసెట్ , టీజీ ఆర్ జె సి కోచింగ్ నిర్వహించబడుతుందనీ ప్రభుత్వపాఠశాలల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంకాకతీయ డిగ్రీ , పీజీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఈ కోచింగ్ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులకు మాత్రమే ఇవ్వబడుతుంది. ఈ కోచింగ్ ప్రతి రోజు ఉదయం 9:30 నుండిసాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించ పడుతుందని చెప్పారు. ఉచితంగా శిక్షణ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ఓఎంఆర్. తో ప్రాక్టీస్ టెస్ట్ లను కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు.. వివరాల కోసం 8142070502, 9032796669, 9666542153, 9491328432. ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.:గడిచిన 15 సంవత్సరాలుగాఈ కోచింగ్ ని పేద విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నాము అని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చే ఉదేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ కోచింగ్ ని వినియోగించుకోవాలనితలిదండ్రులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఈ పాలిటెక్నిక్ కోర్సుల వల్లన విద్యార్థిలో నైపుణ్యత పెరుగుతుంది , అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో లో సమితి ఉపాధ్యక్షులు దాడి భాస్కర్ రెడ్డి , కార్యదర్శి వనం మహేష్ పాల్గొన్నారు.



అమ్మిరెడ్డి పద్మ కు జగదీశ్ రెడ్డి నివాళ్ళు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వేములపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం పట్టణంలోని రామచంద్రగూడెంలో ఉన్న ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పెద్దకర్మను మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి , మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని పద్మ చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు..ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బైరం సంపత్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నిమ్మల నవీన్ రెడ్డి,ఆంగోతు హాతిరాం నాయక్, కట్ట మల్లేష్ గౌడ్, జెరిపోతుల రాములు గౌడ్, సోము సైది రెడ్డి, మందడి సైదిరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, బాల సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్, నాగవెల్లి యాదగిరి, బాలా నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, ఫయాజ్ ఉన్నారు.

ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ -చింతపల్లి



ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ ప్రతిష్టాత్మకంగా చేస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనిరేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల పదేండ్లు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టి పోతే.. పదేండ్లలో జరిగిన ఆర్థికఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టి పోతే..పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాని ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025-26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నామన్నారు. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల భూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి మాజీ జడ్పీటీసీ హరినాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాస భాస్కర్ మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లినర్సిరెడ్డి, దొంత వెంకట నరసింహారెడ్డి, కాయితి జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి గుండెమోని కొండల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కాసరం శ్రీను, నర్సింహా, గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద్ రవి,దాసరి రాజు, మార్కెట్ డైరెక్టర్ హన్మ నాయక్,,సుధాకర్ రెడ్డి,, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా, తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపిడిఓ సుజాత, డిప్యూటీ తాసిల్దార్ ఎండి అసద్ మండల అధికారులు, పలు శాఖల అధికారులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పంచాయతీ కార్యదర్శులు వివిధ సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఊరు, వాడల్లో సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రారంభమైంది ఈనెల 2న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించగా శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వార్డులలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పంపిణీలో స్థానిక కాంగ్రెస్ నాయకులు హడావుడి చేశారు. సర్పంచులు ఎంపీటీసీలు వార్డు కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో ఆయా రేషన్ షాపులలో కాంగ్రెస్ నాయకులే ముందుండి బియ్యం పంపిణీ చేశారు. పట్టణంలోని. 23,24,39,42,43వ వార్డులో వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి లు మొహమ్మద్ ఆరిఫ్, అమృతరెడ్డి, చాంద్ సుల్తానా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా చైర్మెన్ ఎంఎ. సలీం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారోద్దీన్, మాజీ కౌన్సిలర్ జాని పాల్గొని సన్న బియ్యం పంపిణి ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రేషన్ షాపులలో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీ చేశారు.



దామరచర్ల

దామరచర్ల: ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీని కార్యక్రమాన్ని దామచర్లలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సన్నబియ్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంటు కిరణ్, మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సందాల సదానందం, గాల వెంకన్న, నరసింహారెడ్డి ,ఎమ్మార్పీఎస్ నాయకులు శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని పలు కేంద్రాలలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్ర వినోదా మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గోపలాయపల్లిలో ప్రారంభించిన కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , తహశీల్దార్ వెంకటేశ్వర్లు నార్కట్ పల్లి పట్టణాధ్యక్షుడు జేరిపోతుల భరత్ మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య సట్టు సత్తయ్య మండల , కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,యువ నాయకులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా మాండ్ర ,ఎం ఎడవల్లి, తొండలు వాయి గ్రామాలలో చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని శివన్నగూడ గ్రామంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహరుద్దీన్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ,మాజీ సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగి నరసింహ యాదవ్,శివన్నగూడ దేవాదాయ ధర్మకర్త మోర నరసింహా,నున్నగోపుల పెద్దులు,రేషన్ డీలర్లు గోపిడి రవీందర్ రెడ్డి,ఊరిపక్క మహేందర్,గ్రామస్తులు చిలుకూరి యాదయ్య,సంకబుడ్డి రమేష్,సోమయ్య,ఐతరాజు శ్రీను,జిల్లాగోని నరసింహ, అబ్బనగోని నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసి గాయపర్చిన కేసులో మూడు నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-మిర్యాలగూడ

దాడి చేసి గాయపర్చిన కేసులో నిందితునికి మూడు నెలల పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేయాలని మిర్యాలగూడ న్యాయమూర్తి శిరీష శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. 2022 ఫిబ్రవరి 6న యాదగిరి పల్లి గ్రామనికి చెందిన ఆలకుంట్ల తిరుపతి అనే వ్యక్తి కిరాణా షాప్ వద్దకు వెళ్ళాడు. అప్పటికే అక్కడ ఉన్న కొండేటి చరణ్, నక్క మధు అనే ఇద్దరు వ్యక్తులు తిరుపతితో గొడవపడి రాయితో ఎడమ మోకాలి వద్ద ముక్కు మీద కొట్టి గాయపరిచారు. ఘటన పై బాధితుడి అన్న ఆలకుంట సైదులు ఫిర్యాదు మేరకు అప్పటి మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరసింహులు కేసు నమోదు చేసి చార్జ్ షీట్ ధాఖలు చేశారు. నిందితుడు చరణ్ దీప్ పై నేరం రుజువు కావడంతో మూడు నెలలపాటు ప్రతి ఆదివారం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ సేవలు చేయడం తో పాటు వెయ్యి జరిమానా చెల్లించాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితులకు శిక్ష పడడంలో పీపీ కృష్ణయ్య, కోర్ట్ కానిస్టేబుల్ మౌనిక, కోర్ట్ లైసన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ లు సహకారం అందించినట్లు తెలిపారు.